ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 17, మే 2026 | 16 పేజీలు




# ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

తరుగు పేరుతో రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు

కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు

167 కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక అధికారుల నియామకం

జిల్లా కలెక్టర్ అంకిత్

16వ పేజీలో...







# రెవెన్యూ భూమి బదలాయింపులో.. ఆంతర్యమేమిటో?

## గతంలో ఇచ్చిన సిప భూముల సంగతేమిటి..?

సంవత్సరాలు దాటినా భూముల స్వాధీన విషయంలో మోనం ఎందుకు..?

ప్రజా అవసరాలకు ఉపయోగపడే భూమిని బదలాయించటం దారుణం

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

16 లో..

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 16 : సీతారామ ప్రాజెక్టు కెనాల్ లో భాగంగా జిల్లాలో కోల్పోయిన అటవీ శాఖ భూములకు బదులుగా 2017,18 వ సంవత్సరంలో బి జి కొత్తూరు శివారులో గల సిప భూములను రెవిన్యూ శాఖ వారు అటవీ శాఖకు బదలాయించారు. ఆ భూములను అటవీశాఖ అధికారులు ఇప్పటివరకు స్వాధీన పరుచుకోకపోవటంపై మోనం పాటిస్తున్నారని,ఆ భూములని స్వాధీనం చేసుకోకపోగా మళ్ళీ ఇప్పుడు కొత్తగా ప్రజా అవసరాలకు ఉపయోగపడే రెవిన్యూ భూమిని బదలాయింపు చేసే ప్రయత్నం జరుగుతుందని,ఈ రెవిన్యూ భూమి బదలాయింపు లో అంత్యరమేమిటని,సంవత్సరాలు దాటినా ఇచ్చిన సిప భూమిని అటవీ శాఖ స్వాధీనం చేసుకోకపోగా మళ్ళీ కొత్తగా రెవిన్యూ భూమిని బదలాయించే ప్రయత్నం అధికారులు చేయటం దారుణమైన విషయమని బిజి కొత్తూరు గ్రామస్థులు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా స్థానిక రైతులు కొల్లు ఉప్పల్ రెడ్డి,పూజల రవి,సోమా వెంకటరెడ్డి,తెల్లం శ్రీను,మర్రి శంభారెడ్డి మాట్లాడుతూ 2017 వ సంవత్సరంలో సీతారామ ప్రాజెక్టు కెనాల్ కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత ఫారెస్ట్ భూమి తీసుకోవడం జరిగింది. దానికి బదులుగా అశ్వాపురం మండలంలోని కొంత ప్రభుత్వ రెవిన్యూ భూమిని ఫారెస్ట్ వారికి

# పులుసుబొంత ప్రాజెక్టుకు అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు

సజావుగా సాగునీటి ప్రాజెక్టుల పనులు సాగాలి

అన్ని రకాల పనులు వేగంగా పూర్తి అయ్యేందుకు చర్యలు చేపట్టాలి

పినపాక నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



16 లో..

**మణుగూరు, ప్రభాతవార్త, మే 16:** పినపాక ఏజెన్సీలోని కరకగూడెం మండల పరిధిలో ప్రతిపాదిత పులుసుబొంత ప్రాజెక్టు ద్వారా సుమారు 4,500 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను

## జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు సభ్యులకు రివార్డులు అందజేత

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, మే 16 ప్రభాతవార్త

16వ పేజీలో...






# పేరుకే చాపల సొసైటీ.. పెత్తనం దళారిదే..!



2వ పేజీలో...

చెరువులో రాత్రివేళ అక్రమంగా నీటిని తీయిస్తున్న గుత్తేదారు?

కన్నెత్తి చూడని స్థానిక అధికారులు?

బోనకల్, ప్రభాతవార్త

దశాబ్దాల చరిత్ర ఉన్న కలకోట చాపల సొసైటీలో 203 మంది సభ్యులతో N49 రిజిస్ట్రేషన్ నెంబర్తో 1982 నుంచి సభ్యులు చేపలు పట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు, ఈ చాపల సొసైటీ నిర్మాణం కోసం స్థానికంగా ఇరు వర్గాల పార్టీ నాయకులు హత్యగావించబడిన విషయం పాఠకులకు విదితమే, అటువంటి త్యాగాల పునాదులు మీద నిర్మించబడిన కలకోట చేపల



## పేరుకే చాపల సొసైటీ పెత్తనం దళారిదే....!

### మొదటి పేజీ తరువాయి..

సొసైటీ నేడు గుత్తేదారు ఆధీనంలో ఉంది, కొంతమంది దళారులు గుత్తేదారులతో కలిసి, సభ్యులకు వచ్చే ప్రభుత్వ లబ్దిని సహితం గుత్తేదారులు పొందుతున్నారని ప్రచారంలో ఉంది, మండే ఎండలతో భూగర్భ జలాలు అడగడుతుంటే అక్రమంగా స్థానికులతో చెయ్యి కలిపి మత్తడి పగలగొట్టి చేపలు పట్టడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, రానున్న వేసవి ఎద్దడిలో భూగర్భ జలాల అడుగంటడం వల్ల పశువుల పక్షాదులకు నీరు లేకుండా పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, సాంప్రదాయ పద్దతుల్లో చేపలు పట్టడానికి మంగళం ప్రతి సంవత్సరం మత్స్య సంపదను సాంప్రదాయపద్దంగా పడవల మీద సభ్యులు వలలు ఉపయోగించి పట్టాల్సి ఉండగా దానికి విరుద్ధంగా మత్తడిని పగలగొట్టి పూర్తిస్థాయిలో నీళ్ల వదిలి చేపలు పట్టడం ఏమిటని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఇదిలా ఉండగా ఈ గుత్తేదారి ఆధిపత్యంలోని సుమారు నాలుగు నుంచి ఐదు చెరువుల ఉండటం వారికి జిల్లా మత్స్యశాఖ ఆఫీసుతో సత్సంబంధాలు ఉన్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి, అందువల్ల జిల్లా మత్స్యశాఖ అధికారులు దృష్టి సారించటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు, చెరువుల్లో సాంప్రదాయానికి విరుద్ధంగా చేపలు పట్టడం అధికారులకు అందరికీ తెలిసిన చూచి చూడనట్లు ఉండటంవల్ల స్థానిక ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడవచ్చునని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, కాగా ఇప్పటికే ప్రవేటు చెరువుల్లో సుదూర ప్రాంతాల నుంచి ట్రక్కులు ద్వారా వ్యర్థాలను తీసుకొచ్చి వేయటం వల్ల భూగర్భ భూగర్భ జలాలు కలుషితం అయ్యి త్రాగటానికి పనికి రాకుండా పోతున్నాయని స్థానికులు అంటు న్నారు, అధికారులు కలుగజేసుకుని నీటిని విడు దల చేయకుండా కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు, సాంప్రదాయానికి విరుద్ధంగా చేపలు పడుతున్న గుత్తేదారి మీద దళారీ సభ్యులు మీద తగిన చర్యలు తీసుకోవాలని భూగర్భ జలాలను పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు

## బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

**ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :**

ఫీజు రియంబర్స్మెంట్ చెల్లింపు విషయంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మరోసారి బీసీవిద్యార్థులకు అన్యాయం చేసే ప్రయత్నాలు చేస్తుందని బిసిజాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విమర్శించారు. ఈఏపిసెఈటి లో (ఎంసెట్)10వేల లోపు ర్యాంకువచ్చిన బీసీ విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం పూర్తి ఫీజురియంబర్స్మెంట్ చెల్లిస్తుందని, అలాగే ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చేసే బీసీవిద్యార్థులకు ఇచ్చే ఫీజురియంబర్స్మెంట్ పై కూడా ప్రభుత్వం అనేక రకాలుగా ఆంక్షలు పెడుతుంది కానీ శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తూ ఎలాంటి ఆంక్షలు లేకుండా బీసీవిద్యార్థులకి కూడా పూర్తిఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని హామీఇచ్చిందన్నారు.



కానీ ప్రభుత్వం తనహామీని నిలబెట్టుకోకుండా పదివేలలోపు ర్యాంకుని 20వేలకి పెంచాలనే ప్రతిపాదనలు సిద్ధం చేయటాన్ని చూస్తుంటే మరొకసారి బీసీవిద్యార్థులను ప్రభుత్వం మోసం చేస్తుందనే అభిప్రాయం కలుగుతుందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో హామీఇచ్చిన మేరకు బీసీ విద్యార్థులకు కూడా ఎలాంటిఆంక్షలు లేకుండా ప్రభుత్వమే పూర్తి ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే బిసి విద్యార్థులకు పూర్తి ఫీజురియంబర్స్మెంట్ చెల్లించే విధంగా బీసీ ప్రజా ప్రతినిధులు మంత్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

## కేయూ కె-హబ్కు ప్రభుత్వ సంపూర్ణ మద్దతు

**ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం వైస్చాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్రెడ్డి, రూసా 2.0 నోడల్అధికారి ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డితో కలిసి శనివారం హైదరాబాద్లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కె-హెబ్, హైదరాబాద్లోని టి-హబ్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం (ఎంఓయు) గురించి వైస్చాన్సలర్ మంత్రికి వివరించారు.



అలాగే జూలై 2026లో కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి హ్యాకథాన్కు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సమర్పించారు. హ్యాకథాన్ కార్యక్రమాన్ని స్వయంగా ప్రారంభించేందుకు మంత్రి శ్రీధర్బాబు సానుకూలంగా స్పందించారు. తెలంగాణ యువతలో ఆవిష్కరణ, ఇంక్యుబేషన్, స్టార్టప్ సంస్కృతి, పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి కాకతీయ విశ్వవిద్యాలయం చేపడుతున్న కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని హామీఇచ్చారు. హైదరాబాద్ తర్వాత రెండోస్థాయి నగరాలలో స్టార్టప్ కార్యకలాపాలకు వరంగల్ కేంద్రంగా ఎదగాలని, కాకతీయ విశ్వవిద్యాలయం కె-హబ్ తెలంగాణలో ఆవిష్కరణలు, ఉద్యమితకు ప్రముఖకేంద్రంగా రూపుదిద్దుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి..!

**ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యావారోత్సవాల సందర్భంగా కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో విమెన్ హూ ఇన్స్పైర్-గర్ల్ బాస్వర్క్షాప్" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జూమ్వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో నాయకత్వలక్షణాలు, ఆత్మవిశ్వాసం, వృత్తిఅభివృద్ధి, వ్యక్తిత్వ వికాసంపట్ల అవగాహన కల్పించడంపై ప్రధానంగా దృష్టిసారించారు. కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాల మహిళావిభాగ సమన్వయకర్త, గణితశాస్త్ర విభాగ సహాయ ఆచార్యురాలు డాక్టర్ టి.శ్రీలక్ష్మి ప్రారంభించారు. ప్రధాన వక్తలుగా పాల్గొన్న లాంచ్గర్ల్స్ సంస్థ ప్రోగ్రామ్ డెవలప్మెంట్ మేనేజర్ అనామిక సురేష్, డిజిటల్ ప్రోగ్రామ్ మేనేజర్ షాలిని సెంథిల్ మహిళా సాధికారత, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఉపాధిఅవకాశాలు, విజయ



సాధనలో విద్యయొక్క ప్రాధాన్యత వంటి అంశాలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. విద్యార్థినులు తమపై నమ్మకంపెంచు కోవాలని, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. లాంచ్ గర్ల్స్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ అనుషిలా ఛటర్జీ తన జీవిత అనుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి విద్యార్థినులు కష్టపడి చదవాలని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ప్రోత్సహించారు. సమాజంలో బలమైన నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర మంత్రి పొంగులేటిని కలసిన నునావత్ రాధ

**మహబూబాబాద్ రూరల్,మే16,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నునావత్ రాధ ఇటీవల ఎన్నిక కాగా శనివారం తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్లోని మంత్రి క్వార్టర్స్ లో ఎంపి పోరిక బలరాంనాయక్తో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట విజయ్, బీరెల్లి రజినికుమార్లు ఉన్నారు.

## నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం సద్వినియోగం చేసుకోవాలి

**చిన్నగూడూరు,మే16,ప్రభాతవార్త:**



ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం(ఎన్ఎఫ్బిఎస్)అనే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సుజాత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే ఈ పథకం దరఖాస్తు పరిశీలన వంటి ప్రక్రియను మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన కుటుంబాలు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యావారోత్సవాల సందర్భంగా శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆరో రోజు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ, ఈనెల 11నుంచి 17 వరకు రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యావారోత్సవాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాంఅధికారులు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవడంతోపాటు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు గ్రామీణవృత్తి నైపుణ్యాలను తెలుసుకోవాలని సూచించారు. సమయపాలనతో ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసంపనారాయణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య కె.రాజేందర్, ఆచార్య నరసింహాచారి, డా.నరేందర్, డా.వెంకటేశ్వర్లు, డా.సీతారాం, సీనియర్ వాలంటీర్ శివతోపాటు ప్రోగ్రాం అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన

**ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాల సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, సుబేదారిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ కళాశాల గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో పుస్తకప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎం.రెహ్మాన్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎస్.శ్రీదేవి కలిసి కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థుల దైనందిన జీవితంలో పుస్తకాల అవసరం ఎంతో ముఖ్యమని తెలిపారు. కళాశాల గ్రంథపాలకులు కె.నరసయ్య కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ఆనందం వ్యక్తంచేసి విద్యార్థులను అభినందించారు. అలాగే పుస్తకాల ప్రాముఖ్యత గ్రంథాలయ వినియోగంపై అవగాహన కల్పించారు. ఇతర గ్రంథాలయ సిబ్బంది సభ్యులు కూడా విద్యార్థులతో కలిసి చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉపాధ్యాయులు కలిసికట్టుగా రూ. 86 వేల విరాళం సేకరణ

## చిన్నారి రూపకు ఎంఈఓ చే అందజేత

*తల్లాడ, మే 16, ప్రభాతవార్త*

నిత్యం కయ్యానికి కాలు దువ్వే గురువులు ఎందుకు ఈ మధ్య ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలిసి రావడం తాజాగా ఓ నిరుపేద విద్యార్థిని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఉపాధ్యాయ సంఘాలు కలిసికట్టుగా ఆదుకోవడానికి చూపిన మానవత్వంపై ప్రజలనుండి మద్దతు లభిస్తుంది. సాధారణంగా ఉపాధ్యాయులు కుటుంబంలో ఒకరు ఉపాధ్యాయ వృత్తి చేస్తుంటే ఖర్చుల విషయంలో ఆచితూచి వ్యవహరించడం ఒక ఎత్తైతేఇద్దరు ఉద్యోగాలు చేస్తుంటే ఖర్చుల విషయంలో భిన్నంగా వ్యవహరించడం చూస్తుంటాం. కాని దానికి భిన్నంగా బిల్లుపాడుకు చెందిన మోగునూరి రూప నాల్గవ తరగతి చదువుతూ తీవ్రమైన అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఇంత వరకు బాగానే ఉన్నా ఉపాధ్యాయుల్లో సంఘాలకతీతంగా ఒక్కసారే మానవత్వం వెల్లివిరిసింది. సంఘాలకతీతంగా విరాళాలు సేకరించి రూ. 86 వేలు శనివారం రూప తల్లిదండ్రులకు అందజేసి తమ ఉదారతను చాటుకోవడం ఉపాధ్యాయ వర్గాల్లో కూడా ఆశక్తి నెలకొల్పేలా ఉంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న రూప పరిస్థితి చూసి ఉపాధ్యాయులు ఎవరికి వారు తమ యూనియన్‌లో సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి, రూప కుటుంబాన్ని ఆదుకోవడానికి పీఆర్‌టియూ, యూటిఎఫ్, టిపిటిఎఫ్ నేతలు కలిసి కట్టుగా రూప ఇంటికి వెళ్ళి విరాళం అందజేయడం శుభపరిణామం భావించవచ్చు.

దీనికి తోడు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఒక్క తాటిపైకి వచ్చిన ఉపాధ్యాయులు నెల రోజుల వ్యవధిలో మండల స్థాయిలో ఉపాధ్యాయ సంఘనాయకులు అంతా కలిసి సేకరించిన మొత్తాన్ని అందజేయడం ఈ దశాబ్ద కాలంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. కొంత మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తి చేసుకుంటూ కార్పోరేట్ కంపెనీలకు బ్రోకర్లుగా వ్యవహరిస్తుండగా అలాంటి వారిపై సంఘాలు ఎందుకు ఖండించడం లేదో ఆత్మ విమర్శ చేసుకోవాల్సి న పరిస్థితి నెలకొంది. ఈ సహాయాన్ని ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేయగా ఆయన సహచరి సరోజిని, టిపిటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు వడ్డే వెంకటేశ్వరరావు, అద్దంకి గోపాల కృష్ణ, తాళ్ళూరి శ్రీను, వెంకటేశ్వరరెడ్డి, సహచర ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి మహేష్, పడాల తదితరులు పాల్గొన్నారు.



## గుండె ఆపరేషన్ నిమిత్తం మంత్రి తుమ్మల చొరవతో బాధిత కుటుంబానికి రూ.2.50 లక్షల చెక్కు అందజేత

### జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య వెల్లడి

### కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబీకులు, గ్రామస్తులు

*కామేపల్లి, మే 16 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన వరికొల్లు రామయ్య సమీప బంధువు రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామానికి చెందిన రాచరల సైదులు సతీమణి లక్షి ్మ గుండెజబ్బుతో బాధప డుతుంది.నిమ్స్ ఆస్పత్రిలో ఆమెకు ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడి ఆ కుటుంబానికి రూ.2,50,000 రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంజూరు చేయించి శనివారం చెక్కు అందజేయడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివత్యెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పత్తే మహమ్మద్, కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపుడి రాంబాబు,మండల కాంగ్రెస్ నాయకులు దేవేండ్ల రామ కృష్ణ, సీనియర్ నాయకులు దేవేండ్ల కోటేశ్వరరావు,రా యల శ్రీను,దేవుళ్ళ రమణయ్య,సిపియం నాయకులు రాయల సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వరికొల్లు వీరబాబు పాల్గొన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## చేయి చేయి కలుపుదాం..

### .డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం.

### ..డాక్టర్ హారిక, డాక్టర్ రంజిత్ కుమార్ పిలుపు

*కామేపల్లి, మే 16 ప్రభాతవార్త :*

డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ హారిక, డాక్టర్ రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు.జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సమావేశం, ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.డెంగ్యూ వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు.దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు.డ్రై డే, డీ వాటరింగ్, మురుగునీటి గుంటలు లేకుండా తీసుకోవలసిన చర్యలు సైతం వారు వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ కే.వెంకటేశ్వర్లు,హెల్త్ సూపర్వైజర్ నరేంద్ర నాయక్, స్టాఫ్ నర్స్ పుష్పలత, హెల్త్ అసిస్టెంట్ లు గోవింద తిరుమలయ్య,ఎ స్.శ్రీనివాస్,ఏఎన్ఎంలు వెంకటరమణ, పి.ఉషారాణి, కే.హేమలత,ఎల్టి కల్లూరి ఉమామహేశ్వరరావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## వ్యక్తిపై దాడి కేసులో నిందితుని అరెస్టు,రిమాండ్

*అశ్వాపురం,ప్రభాతవార్త, మే 16:*

మొండికుంట గ్రామంలో కొమరం పవన్ అనే వ్యక్తి పై మార్చి 7 న మల్లెల మడుగు కు చెందిన నాగ జనార్ధన్, బొడ్డు శ్రీకాంత్ ,నాగరాజు అను వ్యక్తులు దాడి చేసిన ఘటనలో కొమరం పవన్ కు గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స తరువాత కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసులో కొమరం పవన్ పై దాడి చేసిన నాగ జనార్ధన్ ని ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి తెలిపారు.

## మద్యం మత్తులో వేట కొడవళ్లతో ఘర్షణకు పాల్పడ్డ వ్యక్తులు

*కల్లూరు, మే 16, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో శనివారం ఇరువురు వ్యక్తులు మద్యం మత్తులో వేట కొడవళ్లతో ఘర్షణకు పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గుమ్మా శ్రీను, పోట్రు సత్యనారాయణ ఇరువురు వ్యక్తులు శనివారం మద్యం మత్తులో వేట కొడవలతో నరుక్కున్నారు. స్థానికులు పోలీసులకు, అంబులెన్స్ వారికి సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన గుమ్మ శ్రీనును కల్లూరు లోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు .మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై స్థానిక పోలీసులు పూర్తి వివరాలను తీసుకున్నారు.




## ట్రాక్టర్ ఢీకొని బిల్లుపాడు వాసి మృతి

*తల్లాడ, మే 16, ప్రభాతవార్త*



మండల పరిధిలోని బిల్లుపాడుకు చెందిన లింగం నరసింహారావు (35) బోనకల్, ఆంధ్రా సరిహద్దు గ్రామాల వద్ద ట్రాక్టర్‌ను ఢీకొన్న సంఘటనలో మృతిచెందాడు. ఆంధ్రా వెళ్ళి తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ట్రాక్టర్ ఢీకొని అక్కడికక్కడే మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా ఉండే నరసింహారావు మరణంతో బిల్లుపాడులో విషాదం నెలకొంది. నరసింహారావుకు భార్య, కుమారుడు ఉన్నారు.

## కిష్టాపురం వెంచర్లో వివాహిత యువతి హత్య

### చున్నీతో చంపి వదిలేసినట్లు అనుమానం

### విచారణ కొనసాగిస్తున్న పోలీసులు

*మధిర మే 16 ప్రభాతవార్త*

వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో హత్యకు గురై పడి ఉన్న సంఘటన మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఉన్న ఓ వెంచర్ లో శనివారం వెలుగు చూసింది. మధిర రూరల్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం మేడూరు గ్రామానికి చెందిన వివాహిత మహిళ గోపిశెట్టి కళ్యాణి (28) వైవాహిక జీవితంలో ఏర్పడిన చిన్న చిన్న మనస్పర్థలు నేపథ్యంలో భర్తకు దూరంగా తల్లిదండ్రుల వద్ద తన రెండేళ్ల కుమారుడితో కలిసి జీవిస్తుంది. ఈమె మధిర పట్టణంలోని ఓ ప్రైవేటు వర్తక వ్యాపార సముదాయంలో గుమస్తాగా పనిచేస్తున్నట్లు తెలిసింది. కాగా మృతురాలు ఇటీవల కొంతకాలంగా గంపలగూడెం మండలం కు చెందిన ఒక యువకులతో సాన్నిహిత్యం పెంచుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో వీరి ఇరువురి మధ్యన ఇటీవల నెలకొన్న అనుమానపు మనస్పర్థలు నెలకొన్నట్లు సంఘటన అనంతరం గ్రామంలో గాలివాటు ప్రచారం నెలకొనడం గమనార్హం. మృతురాలు శుక్రవారం ఇంటి నుండి బయటకు వచ్చినట్లు తెలుస్తుండగా, ఈమె ఎక్కడికి వెళ్ళింది ఎవరితో వెళ్ళింది, సంఘటన స్థలానికి ఎవరు తీసుకోవచ్చారు లేదా వేరే ప్రాంతంలో ఈమెను హత్య చేసి సంఘటనా స్థలంలో వదిలి వెళ్లారా అనేది ప్రశ్నగా మారింది. అలాగే సంఘటనా స్థలంలో లభించిన మద్యం ఖాళీ బాటిళ్ళు ఇతర తినుబండరాల కవర్లు లభించడంతో మృతురాలిని శుక్రవారం ఉదయమే సంఘటన స్థలానికి తీసుకువచ్చి పథకం ప్రకారమే హత్య చేసి వదిలి పారిపోయారా అనేది పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఈమె అత్యంత సన్నిహితంగా మెలుగుతున్న వ్యక్తి సెల్ ఫోన్ శుక్రవారం మధ్యాహ్నం నుండి స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో ఈ అనుమానాలకు బలాన్ని చేకూర్చేదిగా మారింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో విగత జీవిగా యువతి నోటికి చున్నితో కట్టేసి పడి ఉన్న దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్న మధిర రూరల్ ఎస్సై లక్షి ్మ భార్గవి, విషయాన్ని రూరల్ సీఐ డీ మధుకు సమాచారం అందించారు. శనివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకున్న ఇరువురు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని స్థానిక స్వచ్ఛంద సంస్థ ఆర్కే ఫౌండేషన్ సహకారంతో పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మధు తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత

**- తహసీల్దార్‌కు వినతి**

**- ఉప సర్పంచ్ గుండె వెంకన్న ఆధ్వర్యంలో లబ్ధిదారుల వినతిపత్రం**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత తీవ్రంగా ఉందని, వెంటనే పరిష్కరించాలని ఉప సర్పంచ్ గుండె వెంకన్న ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, లబ్ధిదారులు శనివారం తహసీల్దార్ కె ఆర్ కె ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. గతంలో ట్రక్కు ఇసుక ..900 నుండి ..1200 ఉండగా, ప్రస్తుతం ..3000 నుండి ..4000 వరకు పెరిగిందని, పేదలు కొనలేక ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో వరదలకు నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని తెలిపారు.గ్రామంలో మంజూరైన సీసీ రోడ్ల పనులు కూడా ఇసుక లేక ఆగిపోయాయని పేర్కొన్నారు.గతంలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఇసుక కూపన్లు అందజేసినట్లే, ప్రస్తుతం కూడా లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరాలంటే ఇసుక సమస్య వెంటనే తీర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు రాజశేఖర్,ఆరిఫ్, నస్రీన్, శ్రీను,ఆకులనారాయణమ్మ, భజన పెద్దనాగం, ప్రవళిక, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బగ్గు మన నిరసనలు

**- పెట్రోల్, డీజిల్, గ్యాస్,పై పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలి**

**- సిపిఐ, జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య**



**ఆళ్లపల్లి 16 మే ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచడంపై సామాన్యులపై మరింత భారంగా పడుతుందని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచడం వలన రవాణా నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటే అవకాశం ఉన్నదని తక్షణమే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య సిపిఐ అన్నారు.మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కొమరం హనుమంతు ఆధ్వర్యంలోను నిరసన ధర్నా చేయడం దజరిగిందని, అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మోసంగా ఉండి ఎన్నికలు పూర్తయిన తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచడం జరిగిందని ధరలు పెరగడం వలన పేద మధ్య తరగతి కూలీలు చేసుకునే వారి బ్రతుకులు అగమ్య గోచరంగా మారే పరిస్థితి ఉందని పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగితే రవాణా చార్జీలు పెరుగుతాయని నిత్యవసర సరుకులు ధరలు బగ్గుమంటాయని కూలీ పనులు చేసుకునే వారికి సాలించాలని వచ్చిన డబ్బులతో తీసుకునే సరుకులకే సరిపోకపోతే పేదవాడి మనుగడ కష్టమవుతుందని ఇవాల కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులను బలోపేతం కోసం ఆదాని అంబానీ లాంటి వాళ్ళ మెప్పుకోసం ధరలు పెరుగుదల వలన పేదల నడ్డి విరుస్తుందని అందుకనే ప్రజా వ్యతిరేక చర్యలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహకార దర్శి వజ్జపగడయ్య రైతు సంఘం జిల్లా నాయకులు పరమ ఇమానియెల్ మండల కార్యవర్గ సభ్యులు మధ్యలో వెంకటేశ్వర్లు రేసు నవీన్ సాయి సురేందర్ కాసనబోయిన నరేష్ శ్రీరామ్ హరీష్ నరెడ్ల సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన

**- బూర్గంపాడ్‌లో కృషి విజ్ఞాన కేంద్రం సదస్సు**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం విత్తనోత్పత్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు.

**- డిమాండ్ ఉన్న వరి రకాల మాత్రమే సాగు చేయాలి..**

మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాల ను మాత్రమే సాగు చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. టి. భరత్ అన్నారు. రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను, ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన రకాలను ఎంచుకొని సాగు చేసుకోవాలని సూచించారు. కేవికే సాంకేతిక సహకారంతో వరి, కందిలో విత్తన ఉత్పత్తి చేపడుతున్న వివరాలు రైతులకు తెలిపారు.

**- భూసారం కాపాడుకోవాలి:**

ఆదిత్య ఎరువులు వద్దు పచ్చిరొట్ట ముద్దు అని బూర్గంపహాడ్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు అన్నారు .రైతులు పోటీతత్వంతో మోతాదుకు మించి ఎరువులు వాడటం వలన భూసారం తగ్గిపోతుందని తెలిపారు. జీలుగ, జనుము, పిల్లిపెసర, పెసర, మినుము వంటి పచ్చిరొట్ట పైర్లు సాగు చేసుకొని భూమిలో కలియదున్నాలని సూచించారు. దీనివల్ల భూసారం పెరుగుతుందని రైతులకు వివరించారు.

**- పంట మార్పిడి అవసరం..**

పంట మార్పిడి అవసరమని ఉద్యాన శాస్త్రవేత్త శివ రైతులకు సూచించారు. రైతులు ఒకే రకమైన పంటలు పండించడం వలన గిట్టుబాటు కావడం లేదని, పంట మార్పిడి పాటించడం ద్వారా సుస్థిర ఆదాయంతో పాటు నేలతల్లి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో , సభ్యులు, 25 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై నిరసన సెగ

**- న్యూ డెమొక్రసీ మండల కార్యదర్శి బట్టు ప్రసాద్**

**ఆళ్లపల్లి 16 మే ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ మండల కార్యదర్శి బట్టు ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు ఐ ఎఫ్ టి యు ఐ జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడంతో రవాణా చార్జీలు పెరిగి పేదల ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని నిత్యవసర సరుకులు పై రేట్లు ఎక్కువగా ఉంటాయని కూలి చేసుకునే మధ్యతరగతి కూలీలకు నిత్యవసర సరుకులకే సరిపోవని వారి పరిస్థితి దారుణంగా ఉంటుందని తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పూనెం రంగయ్య మండల నాయకులు మెస్సు గోపాల్ ఆటికం శేఖర్ బోర్ర వెంకన్నగొగ్గెల గాదరాజు రాంబాబు వీరభద్రం లాజర్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ డెంగ్యూ డే సందర్భంగా ర్యాలీ



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల పి హెచ్ సి సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ డే సందర్భంగా చిన్నబండిరేవు గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డెంగ్యూ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు నినాదాలు ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో పి హెచ్ఎన్ వెంకట నరసమ్మ హెచ్ వి అమ్మాజీ హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు పలువురు సిహెచ్సి సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాకాలు

**- ప్రగల్లపల్లి గ్రామపంచాయతీలో వనమహోత్సవం**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా మండల పరిధిలోని ప్రజల్లపల్లి గ్రామపంచాయతీ లో వన మహోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు ప్రగలపల్లి గ్రామపంచాయతీ స్నున్నబట్టి గ్రామం లో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు ఈ సందర్భంగా దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్ మాట్లాడుతూ పండ్ల తోటలు పెంపకానికి ప్రభుత్వాలు ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తుందన్నారు ఉపాధి హామీ పథకంలో రైతులకు ఉచితంగా వివిధ రకాల పండ్ల మొక్కలు పామాయిల్ నిమ్మ కొబ్బరి జామ డ్రాగన్ ఫ్రూట్ మామిడి వంటి తోటలు పెనపకానికి అయ్యే ఖర్చు పంట చేతికి వచ్చే వరకు 3 సంవత్సరాలు వరకు మెయింటెనేన్స్ ఒక ఎకరాకు 30 వేలు నుండి 70 వేలు వరకు మొక్క రకాన్ని బట్టి వస్తుందని ఈ స్కీమ్ కేవలం సన్న కారు రైతు లకు మాత్రమేనని 5 ఎకరాలు లోపు వున్న రైతులు మాత్రమే అర్హులనీ కాబట్టి మీ పరిధిలో గల పంచాయతీ సెక్రటరిని సంప్రదించి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో దుమ్ముగూడెం స్థానిక సర్పంచ్ గుర్రం నవీన్ గిర్దావర్ కల్లూరి వెంకటేశ్వరరావు ప్రగళ్లపల్లి సెక్రటరి రాజేశ్వరి మరియు గ్రామస్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ డే సందర్భంగా ప్రతిజ్ఞ ర్యాలీ






**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా దుమ్ముగూడెం పి.హెచ్.సి లో మరియు కాటాయిగూడెం గ్రామం లో డెంగ్యూ ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ రుక్మార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు డెంగ్యూ వ్యాధి గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ మరియు ప్రజల చేత ప్రతిజ్ఞ చేపించారు డెంగ్యూ వ్యాధి ఎడిస్ దోమల ద్వారా వచ్చే వ్యాధి దోమల పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాల పరిశుభ్రం గా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించి అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రుక్మార్ రెడ్డి సర్పంచ్ లింగరాజు హెచ్ ఎస్ సాగర్ హెల్త్ అసిస్టెంట్స్ గంగాధర్ ధర్మా పీహెచ్సీ సిబ్బంది దుర్గాదేవి కవిత ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తికోయ హాబిటేషన్‌లో టీకాల కార్యక్రమం పరిశీలన

పాల్వంచ టౌన్, మే 16,(ప్రభాతవార్త):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు జిల్లా శిశు ఆరోగ్య,టీకాల కార్యక్రమ అధికారి డా.ప్రతాప్ ఉల్వనూరు పీహెచ్‌సీ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీ గుత్తికోయ హాబిటేషన్‌లో నిర్వహించిన అవుట్‌రీచ్ టీకాల కార్యక్రమాన్ని శుక్రవారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా టీకాల కార్యక్రమ నిర్వహణ,చిన్నారులకు అందిస్తున్న వ్యాక్సినేషన్ సేవలను సమీక్షి ంచారు. అనంతరం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి టీకాలు మిస్ అయిన పిల్లలు,డ్రాప్‌అవుట్,లెఫ్ట్‌అవుట్ పిల్లలను



గుర్తించారు.ప్రతి చిన్నారికి సమయానికి అన్ని టీకాలు వేయించడం ఆరోగ్య పరిరక్షణకు ఎంతో అవసరమని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నాగభూషణం తదితర ఆరోగ్య సిబ్బంది

## ఏజెన్సీ ప్రాంత సెక్యూరిటీ టెండర్ రద్దు చేయాలి

రుద్రంపూర్, మే 16 ప్రభాతవార్త:

కొత్తగూడెం సింగరేణి ఏరియాలో కాంట్రాక్ట్/ఔట్‌సోర్సింగ్ సెక్యూరిటీ గార్డుల నియామకానికి సంబంధించి "లక్ష్మీ నరసింహ" సెక్యూరిటీ ఏజెన్సీకి కేటాయించిన టెండర్‌ను తక్షణమే రద్దు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజుకు వినతిపత్రం అందజేశారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, భూ బదలాయింపు నిషేధ చట్టాలు 1/59, 1/70, పీసా చట్టం 1996 మరియు 1997 సమత తీర్పు ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు స్థానిక గిరిజనులకే ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. "లక్ష్మీ నరసింహ" సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకుడు



గిరిజనేతరుడు కావడంతో, ఆ సంస్థకు ఏజెన్సీ ప్రాంతంలో టెండర్ చెల్లదని తెలిపారు. ఐటీడీఏ భద్రాచలం పరిధిలో లైసెన్స్ పొందిన గిరిజనులకు మాత్రమే ఇలాంటి టెండర్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు గుగులోత్ కుశ నాయక్, లచ్చు నాయక్, పృథ్వి నాయక్, గణేష్ నాయక్ పాల్గొన్నారు.

## వర్క్ షాప్‌లో మ్యాన్‌పవర్‌ను పెంచాలి

**- ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్**

రుద్రంపూర్, మే 16 ప్రభాతవార్త:

ఏరియా లోని వీకేవర్క్ షాప్ లో పిట్ కార్యదర్శి మధుకృష్ణ అధ్యక్షతన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ పర్యటించి కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడిన అనంతరం సంబంధిత అధికారి డీజీఎం క్రిస్టోఫర్‌ను కలిసి పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా వర్క్ షాప్ కార్మికులకు ప్లే డేస్, పీహెచ్‌డీలు మంజూరు చేయాలని, వర్క్ షాప్‌లో మ్యాన్‌పవర్‌ను పెంచాలని, అధిక బరువులు ఎత్తేందుకు ఫోర్క్ లిఫ్టర్ వాహనాలు, ఈఓటీ యంత్రాలను త్వరితగతిన సమకూర్చాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి ఏరియాలకు సంబంధించిన బ్రేక్‌డౌన్ మరియు మరమ్మత్తు పనులను ఏరియా వర్క్ షాప్ కార్మికులు



సకాలంలో పూర్తి చేస్తూ కీలక సేవలు అందిస్తున్నారని పేర్కొంటూ, వారి సేవలను గుర్తించి ప్లే డేస్, పీహెచ్‌డీలు తప్పనిసరిగా ఇవ్వాలని డీజీఎంకు తెలిపారు. సమస్యలపై స్పందించిన డీజీఎం క్రిస్టోఫర్, కార్మికుల ప్లే డేస్ మరియు పీహెచ్‌డీల అంశంపై సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మధుకృష్ణ, ఆఫీస్ బేరర్ గుమ్మడి వీరయ్య, పిట్ కమిటీ సభ్యులు కరుణాకర్, మెంగని రోషన్, వర్క్ షాప్ కార్మికులు పాల్గొన్నారు.

## పీవీకే 5 గనికార్మిక సమస్యలపై మేనేజర్‌ను కలసిన రజాక్

రుద్రంపూర్, మే 16 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ను కార్మికుల సమస్యల పై ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, పీవీకే 5 ఐఎన్టీయుసి ప్రతినిధి బృందంతో కలిసి చర్చించడం జరిగినది. షిఫ్ట్ ఒర్మెన్ రెస్ట్ రూమ్, క్యాంటీన్ సమస్యలను మేనేజర్ దృష్టికి తీసుకు రావడం జరిగినది. క్యాంటీన్ ప్రొవిజెన్స్ విషయాన్ని సూపర్ బజార్ ఎం డి తో కూడా మాట్లాడడం జరిగినది. మేనేజర్ స్పందిస్తూ వెంటనే పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం



జరిగినది. అనంతరం ఈ ఎం సూపర్ వైజర్లు, టెక్నీషియన్ ల రెస్ట్ రూమ్లకు వెళ్లి అందరిని మర్యాద పూర్వకముగా కలసి రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, టి.నాగార్జున, జి. నవీన్, బండి సాయి, రాహుల్, చిరంజీవి, సీతారాం, కొమ్ము సాంబయ్య, బాలు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.





## పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- కొత్తగూడెం డి.ఎస్.పి ఆదినారాయణ**

**- అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**- శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన చూస్తూ ఊరుకోం**

చంద్రుగొండ ప్రభాతవార్త:



పశువులను అక్రమ రవాణా చేస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని కొత్తగూడెం డి.ఎస్.పి ఆదినారాయణ హెచ్చరించారు. హైదరాబాదుకు అక్రమంగా తరలిస్తున్న 122 పశువులను పట్టుకొని పలువురు పై కేసు నమోదు చేసిన ఘటనపై శనివారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి ఆదినారాయణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.... జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 12వ తేదీ సాయంత్రం మహమ్మద్ నగర్ గ్రామం వద్ద మట్టి రోడ్డు, ఫారెస్ట్ ఏరియా సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. అదే సమయంలో ఏపీ 29 యు 4656 నంబర్ గల లారీలో సరైన అనుమతి పత్రాలు లేకుండా 28 పశువులను రవాణా చేస్తుండగా పోలీసులు గుర్తించారు. లారీలో ఉన్న డ్రైవర్ సయ్యద్ ఖాజా పాషా, క్లీనర్ మహ్మద్ ఖురేష్, లను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా మహమ్మద్ నగర్ గ్రామ శివారులో ఫారెస్ట్ ఏరియాను ఆనుకొని ఉన్న సయ్యద్ పీర్ ముహమ్మద్ ఖాళీ వ్యవసాయ భూమి వద్ద మరికొన్ని పశువులను రహస్యంగా దాచిపెట్టినట్లు తెలిసిందని వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించగా అక్కడ 94 పశువులను గుర్తించడం జరిగిందన్నారు. అలాగే అక్కడ కాపలా కాస్తున్న ఎస్.కే. ఇస్మాయిల్, ఎస్.కే. నాగుల్ మీరా, సయ్యద్ పీర్ మొహమ్మద్ లను, అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. మొత్తం 122 పశువులు, లారీని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రాథమిక విచారణలో నిందితులు వివిధ ప్రాంతాల నుండి పశువులను కొనుగోలు చేసి, హైదరాబాద్ కబేళాలకు తరలించి డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ అక్రమ రవాణా చేస్తున్నట్లు వెల్లడైందన్నారు. ఈ ఘటనపై చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ఆరుగురిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచడం జరుగుతుందన్నారు. పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ పెక్టర్ శ్రీలక్ష్మి చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## షిర్డీ సాయిబాబా భజన మందిరంలో వార్షికోత్సవ పూజలు

**- పూజల్లో పాల్గొన్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల దంపతులు**

పాల్వంచ, మే 16 ప్రభాతవార్త:

13వ వార్షికోత్సవ సందర్భముగా పాత పాల్వంచలోని ప్రసిద్ధి చెందిన శ్రీ షిర్డీ సాయిబాబా భజన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు చిలుకూరి దినకరశాస్త్రి, దేవాలయం వ్యవస్థాపకులు ముత్యాల కోటేశ్వరరావు, కృష్ణవేణి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గణపతి పూజ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమాలలో దేవాలయం వ్యవస్థాపకులు ముత్యాల కోటేశ్వరరావు, కట్టా శ్రీను, పాశం నాసరయ్య, కట్టా నర్సింహారావు, వెంకట కృష్ణ, గూడపాటి నాగేశ్వరరావు, ఉషశ్రీ, కృష్ణవేణి, జయలక్ష్మి ,మాచవరపు లక్ష్మి ,రాఘవమ్మ, కృష్ణకుమారి, మధురవాణి, సామ్రాజ్యం , విజయరాణి,



స్వరూపరాణి, వరలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# తరుగు పేరుతో రైతుల రక్తం పీలుస్తున్న మిల్లర్లు

- అధికారుల మోనం.. రైతాంగంపై మోపుతున్న మరింత భారము
- క్వింటాకు 8 నుంచి 15 కేజీల వరకు తరుగు.. ఒప్పుకోకపోతే రోజుల తరబడి వెయిటింగ్
- వెయిటింగ్ ఛార్జీలతో మరో దోపిడీ.. మంత్రుల హెచ్చరికలను పెడచెవిన పెడుతున్న మిల్లర్లు
- మిల్లర్ల యజమానులు రైతులను నిలువునా దోచుకుంటున్న ఒక్క మిల్లర్ యజమాని పైన కూడా క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టడం లేదని అధికారులను నిలదీస్తున్న రైతులు
- రైతులను దోపిడీ చేస్తున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్





**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు శాపంగా మారింది. ఐకెపి కేంద్రాల ద్వారా రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలిస్తే, అక్కడ మిల్లర్ల యజమానులు "తరుగు" పేరుతో రైతులను బహిరంగంగా దోచుకుంటున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఒక క్వింటాకు 8 కేజీల నుంచి 15 కేజీల వరకు అక్రమంగా తరుగు తీస్తూ రైతుల చెమటోడ్చిన పంటను నిలువుదోపిడీ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ముదిగొండ మండలంలోని వనం వారి కృష్ణాపురం మరియు అమ్మపేట బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర మిల్లర్ల వద్ద పరిస్థితి మరింత దారుణంగా ఉందని రైతులు వాపోతున్నారు. తరుగు తీసేందుకు రైతులు ఒప్పుకుంటేనే ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటున్నారని, లేదంటే రోజుల తరబడి లారీలను నిలిపివేసి రైతులను మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇక ధాన్యం దిగుమతిలో జాప్యం చేయడంతో వాహనాల వెయిటింగ్ ఛార్జీలు కూడా రైతులపైనే పడుతున్నాయి. ఒకవైపు ప్రకృతి విపత్తులు, మరోవైపు పెట్టుబడి భారం, ఇప్పుడు మిల్లర్ల దోపిడీతో రైతులు పూర్తిగా నష్టాల్లో కూరుకుపోతున్నారు. "పంట పండించేది రైతే.. కానీ లాభాలు పొందేది మధ్యవర్తులు, మిల్లర్లే" అంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు తరుగు పేరుతో రైతులను వేధిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పలు సందర్భాల్లో హెచ్చరించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ ఆదేశాలు అమలు కావడం లేదని రైతులు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు మిల్లర్ల అక్రమాలపై కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మిల్లర్ల వద్ద జరుగుతున్న అక్రమ తరుగు దందాపై సమగ్ర విచారణ చేపట్టి, రైతులను వేధిస్తున్న మిల్లర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతు చెమటకు విలువ లేకపోతే వ్యవసాయ వ్యవస్థనే నాశనం చేసినట్టేనని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది.

## ముదిగొండలో జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీ




**ముదిగొండ, ప్రభాతవార్త:** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ముదిగొండ సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ప్రజలకు డెంగ్యూ జ్వరంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం దోమకాటు ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి శిశువులు, పిల్లలు, పెద్దలు అందరినీ ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. తేలికపాటి నుండి తీవ్రమైన జ్వరం, ఒళ్ళు నొప్పులు, తలనొప్పి, కీళ్ల నొప్పులు, దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. డెంగ్యూ నివారణలో భాగంగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల నివారణ మందులు ఉపయోగించాలని సూచించారు. అలాగే బాధితులు తగినంత విశ్రాంతి తీసుకోవడం, మజ్జిగ, పండ్ల రసాలు, ఓఆర్ఎస్ ద్రావణాలు ఎక్కువగా తీసుకోవడం ద్వారా కోలుకునే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ వైద్యాధికారి జాలాది నాగేంద్ర ప్రసాద్, సీహెచ్ఓ మధుసూదన్‌రావు, పీహెచ్ఎన్ జ్యోతి, సూపర్వైజర్లు లత, పద్మావతి, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్ షెల్టర్, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి

### - ఐటీసీ డీజీఎంకు వినతి పత్రం అందజేసిన సర్పంచ్



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 16:** మొండికుంట గ్రామం 6 గ్రామ పంచాయతీ కూడలి అని, ఈ గ్రామంలో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే దానిని ఏర్పాటు చేయాలని కోరుతూ ఐటిసి పిఎస్ పిడి డీజీఎం అడ్మిన్ చంగల్ రావు ను కలిసి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ మర్రి సంధ్య ఉపసర్పంచ్ శివారెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొండికుంట గ్రామంలో ఉన్నటువంటి బస్ షెల్టర్ మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు లో భాగంగా నిర్మూలించారని, అప్పటినుండి ఇప్పటివరకు గ్రామంలో బస్టాండ్ లేదని, మొండికుంట గ్రామం 6 గ్రామపంచాయతీల ప్రధాన కూడలి అని ప్రయాణికులు అందరూ ఈ గ్రామానికి వచ్చి ప్రయాణిస్తారని , బస్టాండ్ సదుపాయం లేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య తీవ్రత దృష్ట్యా బస్టాండ్ ను ఏర్పాటు చేయగలరని, అలాగే అంగన్వాడి 2 కేంద్రం బిల్డింగ్ శిథిలావస్థలో ఉందని అక్కడి విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, గ్రామంలో చాలా వీధుల్లో డ్రైనేజీ సరిగా లేక గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారని, గ్రామపంచాయతీలో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ సదుపాయాలను మా గ్రామానికి కల్పించాలని కోరామని తెలిపారు. సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు.

## గొందిగూడెంలో భూగర్భ శాస్త్రవేత్తలు పర్యటన

### - త్రాగునీటి సదుపాయాల కోసం పరిశీలన



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 16;** గొంది గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ దాటి వెంకటలక్ష్మి ౹ సోమవారం ప్రజావాణిలో గ్రామ పంచాయతీలోని త్రాగునీటి సమస్యపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసిన దరిమిలా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శనివారం గొందిగూడెం గ్రామపంచాయతీ కి మిషన్ భగీరథ అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి భూగర్భ శాస్త్రవేత్తలు, భూగర్భ జల శాఖ విభాగం అధికారులు గ్రామాన్ని సందర్శించి నీటి కొరత ఉన్న గుంపులు, వార్డులను పరిశీలించారు. చేతి బోర్లు, 60 కె ఎల్, 100 కె ఎల్ ట్యాంకులకు సంబంధించిన మోటర్ల ఏర్పాటు కోసం అవసరమైన పాయింట్లను గుర్తించారు. సత్వరమే సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించి, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం అయ్యేవిధంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ కు సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి ౹ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, గంగయ్య, వార్డు సభ్యులు బండ్ల సాయి, గ్రామస్తులు కాటిబోయిన సమ్మయ్య, చిచ్చుడి లక్ష్మణ్, పూణేం కిట్టు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా శీలంశెట్టి వీరభద్రం ఏకగ్రీవ ఎన్నిక

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త, మే 16 ;**



మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా శీలంశెట్టి వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి దేవేంద్రం, కోశాధికారిగా మదూరి పూర్ణచంద్రరావు, గౌరవ అధ్యక్షుడిగా కొత్త సీతారాములు ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం నగరంలోని గ్రాండ్ గాయత్రి హోటల్లో సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన నాయకులంతా అధ్యక్షుడు ఎంపిక నిర్ణయాన్ని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిర్ణయానికి వదిలేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆ మేరకు జిల్లాస్థాయిలో సంఘం నిర్మాణం, భవిష్యత్ అవసరాలు, సమస్యలపై చురుకుగా స్పందించే తత్వం కలిగిన శీలంశెట్టి వీరభద్రం పేరు ఆయన ప్రకటించగా సభ్యులంతా హర్షధ్వానాలతో అంగీకారం తెలిపారు. అనంతరం మున్నూరు కాపు సంక్షేమ సంఘం అనుబంధ సంఘాలైన యువజన, మహిళా విభాగాలకు సైతం ఏకగ్రీవంగా కమిటీలను ఎన్నుకున్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా తోట రమేష్, ప్రధాన కార్యదర్శిగా మాటేటి కిరణ్ కుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పగడాల మంజుల, తోట సుజలా రాణి ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రముఖులు మేకల బిక్షమయ్య, ఆర్జెసి కృష్ణ, కనకం జనార్ధన్, పొదిల రవికుమార్, శెట్టి రంగారావు, లక్కినేని రఘు, గీతా వెంకన్న, పొన్నం వెంకటేశ్వర్లు, బచ్చు విజయ్ కుమార్, జాబిశెట్టి శ్రీనివాసరావు, వివిధ నియోజకవర్గాల బాధ్యులు ఆళ్ల కృష్ణ, మారిశెట్టి వెంకటేశ్వరరావు, తోట గణేష్, మాజీ కార్పొరేటర్లు తోట రామారావు, మాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరస్తుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 18 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులలో ఇద్దరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర ప్రదేశ్ ర్నాష్ట లోని వెస్ట్ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి వాట్సప్‌లో పరిచయం అయి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 18 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను మరియు వివిధ కేసులలో నిందితుడు గా ఉన్న అకౌంట్ హోల్డర్ అయిన సింగంశెట్టి సురేష్ , వయస్సు 32 సం: లు ను వెస్ట్ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సీహెచ్ఆర్వీ ఫణిందం, అట్టి టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భూక్యా రవి కుమార్ , ఎస్సై లు ౹రజిత్ కుమార్ , విజయకుమార్ లను, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రావు , కానిస్టేబుల్స్ భాను మూర్తి , , కృష్ణ ప్రసాద్ , నాగేశ్వరావ్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బం దిని ఖమ్మం సీపీ సునీల్ దత్, అభినందించారు.

# ఘనంగా సాంస్కృతిక పోటీలు...

## - అలరించిన విద్యార్థులు జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎస్. శంభు ప్రసాద్



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 16 ప్రభాతవార్త:**
కళలు విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి మూలమని, విద్యార్థులు వీటిని నిరంతరం సాధన చేయడం ద్వారా మంచి ప్రతిభను ప్రదర్శించవచ్చుని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎస్. శంభు ప్రసాద్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక.. 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 11 నుండి జరుగుతున్న విద్యా వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా స్థాయిలో కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాల దినోత్సవం కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 70 మంది విద్యార్థులు పాల్గొని డ్రాయింగ్, క్రాఫ్ట్, సాంస్కృతిక ప్రదర్శనల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ముగింపు ఉత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శంభు ప్రసాద్ మాట్లాడుతూ... విద్యా వారోత్సవాలలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉన్న వివిధ రకాలైన కళలను వెలికితీయటానికి ప్రధానమైన వేదిక అని దీనిని విద్యార్థిని విద్యార్థులందరూ వినియోగించుకుని వారి ప్రతిభను ప్రదర్శింపజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. సాంస్కృతిక ప్రదర్శనలలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీ మ్రదేవి పల్లెకు చెందిన కే సరస్వతి, ద్వితీయ బహుమతి కేజీబీవీ జూలూరుపాడు బృందం, తృతీయ బహుమతి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పాల్వంచకు చెందిన పి జస్విత సాధించగా డ్రాయింగ్ పోటీలో ప్రథమ బహుమతి బూర్గంపాడు రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఏ. రూపా దేవి, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండుగులపల్లి కి చెందిన టి. శ్రావ్య, తృతీయ బహుమతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పాల్వంచకు చెందిన డి.జనని సాధించారు. క్రాఫ్ట్ విభాగంలో ప్రథమ బహుమతి బూర్గంపాడు రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఏ. సాయి మనస్వి, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొర్రాజులగుట్ట కి చెందిన కే. భవ్య శ్రీ, తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుజాతనగర్ చెందిన వి. అక్షర సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కార్యదర్శి ఎస్. మాధవరావు, జిల్లా బాలిక విద్య కోఆర్డినేటర్ జే. అన్నామని, జిల్లా సైన్స్ అధికారీ బి. సంపత్ కుమార్, లక్షీ మ్రదేవి పల్లి మండలం ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా లైలా, వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

## - పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

## - ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తాం: సిపిఐ




**కొత్తగూడెం టౌన్, మే 16 ప్రభాతవార్త:**
నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల సంక్షేమాన్ని విస్మరించి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య విమర్శించారు. దేశంలో పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల సామాన్యుడిపై మోయలేని భారం పడుతోందని, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే అదుపు చేయాలని కోరారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నా దేశంలో మాత్రం చమురు సంస్థల కార్పొరేట్ దోపిడీ సాగుతోందని, దీనిని అరికట్టడానికి ఇంధన ఉత్పత్తులను వెంటనే జీఎస్టీ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. వంటగ్యాస్ ధరను తగ్గించి, గతంలో ఉన్న సబ్సిడీని పునరుద్ధరించాలన్నారు. పేదలను ఆదుకునేందుకు రేషన్ దుకాణాల ద్వారా అన్ని రకాల నిత్యావసరాలను సరఫరా చేయాలని, లేనిపక్షంలో పెంచిన ధరలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు మాచర్ల శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, గుమ్మడెల్లి దుర్గయ్య, ఖయూమ్, లక్షీ మ్రనారాయణ, ధన్రాజ్, ఇర్ఫాన్, జహీర్, షాహీన్, రసూల్ బడుగు భాస్కర్, ఆరేల్లి కృష్ణ, అజయ్, బాబు జానీ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొన్న సర్పంచ్





**పాల్వంచ ,మే 16,ప్రభాతవార్త:**
బసవతారక కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని సీతానగర్ కాలనీలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ఉండేందుకు ప్రతి హ్యాండ్ బోర్ పంపును మరమ్మతులు చేయించడం, అవసరమైన చోట్ల కొత్త పైపులు వేయించడం చేపట్టారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా స్థానిక అంగన్వాడి పాఠశాలలో ఐదు సంవత్సరాల పిల్లలకు నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు టీకాలు వేయించే ప్రక్రియను పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు టీకాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. ఇంకా గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించి, పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వేసవి కాలంలో గ్రామ ప్రజలకు ఎటువంటి నీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్‌కు ఎంపికైన చిన్నారులకు డీఎస్పీ సతీష్ అభినందనలు





**పాల్వంచ టౌన్, మే 16,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2026లో ప్రతిభ కనబర్చిన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ రెండవ డివిజన్‌కు చెందిన బొమ్మ రోజస, తాన్వి జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను డీఎస్పీ సతీష్ ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చిన్నారులు క్రీడల్లోనే కాకుండా విద్యలో కూడా రాణించాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే చిన్నారుల తల్లిదండ్రులు మరియు కోచ్ రాంబాబును అభినందిస్తూ, వారి ప్రోత్సాహం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, క్రీడాభిమానులు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఈనెల 18న 2కే రన్...

**కొత్తగూడెం టౌన్, మే 16 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 18 నుండి 23వ తేదీ వరకు యూత్ వీక్ సెలబ్రేషన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి రఘురామిరెడ్డి తెలిపారు. 18వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుండి రైల్వే స్టేషన్ వరకు అదేవిధంగా అన్ని మండల మున్సిపాలిటీ కేంద్రాల్లో 2కే రన్ ఉంటుందని చెప్పారు. 19వ తేదీన పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిలింగ్, 20వ తేదీన యూత్ లీడర్ షిప్ సమ్మిట్ యూత్ పార్లమెంట్, 21వ తేదీన స్పోర్ట్స్ డే, 22వ తేదీన సర్వ్ అండ్ సపోర్ట్ యూత్ ఫర్ క్లీన్, 23వ తేదీన ఉద్యోగ సాధన రామచంద్ర డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా ఉంటుందని చెప్పారు.

# పెట్రోల్,డీజిల్ ధరల పెంపుకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**పాల్వంచ టౌన్,మే 16,ప్రభాతవార్త:**



పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర భారం మోపుతోందని సీపీఐ నాయకులు విమర్శించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం పాల్వంచలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచబోమని హామీలు ఇచ్చి, ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజలపై భారాలు మోపుతోందని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు ఇక్కడ ఎందుకు ధరలు తగ్గించలేదో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్యాస్ ధరల పెంపుతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, చిన్న టిఫిన్ సెంటర్లు, హోటళ్లు నష్టాల్లోకి వెళ్లి ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. చమురు ధరల పెంపుతో రవాణా వ్యయాలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు మరింత అధికమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికులు కనీస వేతనాలు కూడా పొందలేని పరిస్థితుల్లో ధరల పెంపు ప్రజల జీవనాన్ని సంక్షోభంలోకి నెడుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయిల్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం మరిన్ని ధరల పెంపులకు సిద్ధమవుతోందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలే ప్రజలను రక్షి స్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వీ.పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఎస్‌పి రెహమాన్, ఎస్‌కే గౌస్, హైమద్ జానీ, కరీం, నామ పండు, కాకటి రవీందర్, ప్రేమచంద్, రామాచారి, కృష్ణ, వెంకన్న, అల్లి వెంకటేశ్వర్లు, లక్షీ మ్ర, విజయ, పద్మ, హెచ్ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్లకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- భూ భారతీ పోర్టల్ మ్యాపింగ్, రిజిస్ట్రేషన్ల ద్వారా సర్వేయర్లకు ఆదాయం వచ్చే అవకాశాలు**

**- రీ సర్వే కార్యక్రమాల్లో అవసరాన్ని బట్టి లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తాం**

**- లైసెన్స్డ్ సర్వేయర్లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం మే 16, ప్రభాతవార్త:**
లైసెన్స్ సర్వేయర్లకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి లైసెన్స్ సర్వేయర్లతో పలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా లైసెన్స్ సర్వేయర్లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి తమకు శిక్షణ, అప్రెంటిషిప్ పూర్తి చేసిన తర్వాతే లైసెన్స్ లు జారీ చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..ప్రస్తుతం భూ భారతీ పోర్టల్ మ్యాపింగ్ ప్రక్రియ అమలులోకి వచ్చిందని, తిరుమలాయపాలెం మండలంలో రీ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ ప్రక్రియలో కొంతమంది లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తున్నామని, భవిష్యత్తులో భూముల కొనుగోలు, రిజిస్ట్రేషన్ల సమయంలో మ్యాపింగ్ విధానం అమలులోకి వస్తుందని, కూసుమంచి గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లో అమలు చేస్తామని, దీంతో లైసెన్స్ సర్వేయర్లకు పని, ఆదాయం లభిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాల కల్పనపై సానుకూలంగా ఉందని, దీనికి కొంత సమయం అవసరమని తెలిపారు. రీ సర్వే సమయంలో అవసరాన్ని బట్టి లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తామని రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా ఆదాయం వచ్చే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రైవేట్ వ్యక్తులు సర్వేలు చేయించుకున్నా కూడా సర్వేయర్లకు ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. వ్యవస్థ పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిన తర్వాత లైసెన్స్ సర్వేయర్లకు క్రమంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.సర్వే ఫీజుల పెంపు అనేది జిల్లా స్థాయిలో తీసుకునే నిర్ణయం కాదని, ప్రభుత్వం నిర్ణయించాల్సిన అంశమని కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ సేవలు అవసరాన్ని బట్టి ఉండే సేవలని చెప్పారు. ప్రస్తుతం రోజుకు 500 నుంచి 600 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, భవిష్యత్తులో క్రమంగా రెగ్యులర్ పని వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి మండలంలో నెలకు సగటున 200 నుంచి 250 వరకు లావాదేవీలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ప్రతి లైసెన్స్ సర్వేయర్‌కు వారి పనిని బట్టి ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. లైసెన్స్ సర్వేయర్లు ఇచ్చిన వినతులను ప్రభుత్వానికి పంపిస్తామని, కొన్ని విధాన పరమైన నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఫీల్డ్‌లో ఎవరైనా తప్పులు చేస్తే వారి లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో లైసెన్స్ సర్వేయర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా డెయిరీ అమలుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- నిధులు వృథా కాకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి**

**- గ్రామ, మండల స్థాయిలో మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టాలి**

**- ఉపాధి హామీ ద్వారా మౌళిక సదుపాయాల పనులకు వెంటనే పరిపాలనా అనుమతులు పొందాలి**

**- ఇందిరా మహిళా డెయిరీపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం మే 16, ప్రభాతవార్త :**
ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమం అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ప్రతి శాఖకు కేటాయించిన లబ్దిదారుల లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ విడుదల అనంతరం అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్దిదారులను గుర్తించి, పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమానికి సంబంధించి బడ్జెట్ త్వరగా విడుదలయ్యేలా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, మైనారిటీ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. విడుదలైన నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, యూనిట్లు నిర్దేశిత కాల వ్యవధిలో గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిధులు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమానికి అవసరమైన గ్రామ స్థాయి, మండల స్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సమాంతరంగా చేపట్టాలని, దీనిపై సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు వెంటనే పొందాలని సూచించారు.కొంతమంది లబ్దిదారులకు అవసరమైన పశువుల షెడ్ల నిర్మాణాలను ఉపాధి హామీ క్రింద పరిగణనలోకి తీసుకుని, వాటిని నిర్దిష్ట సమయంలో పూర్తి చేసే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పశువుల షెడ్ల నిర్మాణానికి ప్రారంభంగా వినియోగిస్తున్న డీఎంఎఫ్‌టీ నిధులను, ఉపాధి హామీ నిధులు మంజూరైన తర్వాత తిరిగి జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో సభ్యులకు మంజూరైన పశువుల షెడ్ల నిర్మాణాలకు సంబంధించి, ఆసక్తి చూపిస్తూ ముందుండి పనులు చేపట్టే లబ్దిదారులను ఎంపీడీవోలు గుర్తించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో ఇప్పటికే పనులు ప్రారంభమైన లబ్దిదారుల కోసం అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. ప్రగతిశీల లబ్దిదారులకు పనులు ప్రారంభించేందుకు అడ్వాన్స్ మొత్తాన్ని అందించి, అనంతరం ఉపాధి హామీ నిధులు వచ్చిన తర్వాత ఆ మొత్తాన్ని తిరిగి జమ చేసే విధానాన్ని పారదర్శకంగా, ఖచ్చితంగా పర్యవేక్షించాలని అధికారులకు తెలిపారు.పశువుల షెడ్ల నిర్మాణం పటిష్టంగా, నాణ్యతతో ఉండేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన లబ్దిదారులకు సోలార్ వ్యవస్థ ఏర్పాటును కూడా చేపట్టాలని ఆదేశించారు. రెడ్కో అధికారులతో సమన్వయం చేసుకుని అర్హతలను పరిశీలించాలని సూచించారు. సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు సాధ్యమైన ప్రాంతాలను సాంకేతికంగా పరిశీలించి, అనుకూల ప్రాంతాల్లోనే పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా డెయిరీ వచ్చే రెండు సంవత్సరాల్లో పూర్తిస్థాయి స్వయం సమృద్ధి సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి బీఎంసీ వద్ద బ్రేక్ ఈవెన్ సాధించేందుకు రోజుకు ఎంత లీటర్ల పాలు సేకరించాల్సి ఉంటుందో అంచనా వేసి, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డెయిరీ స్థిరత్వం కోసం ఎంత మేర పాలు సేకరించాలి, సేకరించిన పాలను ఎక్కడ విక్రయించాలి అనే అంశాలపై పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళికను వచ్చే మంగళవారం లోగా సమర్పించాలని ఆదేశించారు.గరిష్టంగా 10 రోజులు ఆపరేషనల్ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని ఆర్థిక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి 10 రోజులకు వ్యాపారం ద్వారా నిధులు అందే విధంగా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై స్పష్టమైన ప్రణాళిక ఉండాలని తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణలో ఆదాయం, వ్యయం, పాల సేకరణ, మార్కెటింగ్, తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణను పకడ్బందీగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీ, డిఆర్డిఒ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జి.జ్యోతి, ఇంచార్జీ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ముజాహిద్, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి పురంధర్, పంచాయతీ రాజ్ ఈఈ మహేష్, విజయ డెయిరీ డిడి కె.రవి కుమార్, డిఆర్డిఒ ఏపిడి జయశ్రీ, వ్యవసాయ శాఖ ఏడిఏ ఎస్. విజయ్ చంద్ర, ఏపిఎంలు, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## సెడార్ వ్యాలీ స్కూల్ ఆధ్వర్యంలో నేడు విద్యాసదస్సు

**- సెడార్ వ్యాలీ స్కూల్ కరస్పాండెంట్ రవిమారుత్**



**ఖమ్మం విద్యా విభాగం మే 16, ప్రభాతవార్త:**
సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా సెడార్ వ్యాలీ , టెండర్ రూట్స్ స్కూల్స్ ఆధ్వర్యంలో విద్యాసదస్సును నేడు ఆదివారం ఉ.10గం.. లకు ఖమ్మం, బైపాస్ రోడ్లోని సప్తపది ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని సెడార్ వ్యాలీ స్కూల్ కరస్పాండెంట్ పి.రవిమారుత్ , డైరెక్టర్ ఆర్. పార్వతీరెడ్డి తెలిపారు.ఈ విద్యాసదస్సులో జెన్ జీ , పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సవాళ్ళు అనే అంశంపై ప్రముఖ సినీనటి, రచయిత, దర్శకురాలు రోహిణి ముల్లేటి మాట్లాడతారని తెలిపారు. కేంబ్రిడ్జ్ కరిక్యులమ్ అడ్వాంటేజెస్ పై ప్రముఖ ఎడ్యుకేషనల్ ట్రైనర్ డాక్టర్ రంజనీ కృష్ణన్ ప్రసంగించనున్నారు. పిల్లలు సమ్మర్ క్యాంపులో నేర్చుకున్న వివిధ అంశాల ప్రదర్శనతోపాటు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సెడార్ వ్యాలీ స్కూల్ కరస్పాండెంట్ పి.రవిమారుత్ , డైరెక్టర్ ఆర్. పార్వతీరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పెన్షన్ దారులకు "లైవ్ నెస్ అథ్నెటికేషన్" అమలు

**ఖమ్మం మే 16, ప్రభాతవార్త:**
చేయూత పథకం కింద పెన్షన్లు పొందుతున్న లబ్దిదారులకు "లైవ్ నెస్ అథ్నెటికేషన్" అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. లైవ్ నెస్ అథ్నెటికేషన్ ద్వారా అసలైన లబ్దిదారులను గుర్తించే ప్రక్రియను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక శాఖ అధికారులు, సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) విభాగాలు చేపట్టనున్నాయి. సామాజిక భద్రతా పింఛన్లకు లైవ్ అథ్నెటికేషన్ కొరకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్ వేర్ (ఎఫ్.ఆర్.ఎస్), బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ సాంకేతికతతో ప్రత్యేక మొబైల్ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలోని 20 మండలాలు (586 గ్రామపంచాయితీలు), 05 మునిసిపాలిటీ ల నుండి 1,76,950 మంది పెన్షన్ తీసుకొనే లబ్దిదారులకు ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్ వేర్ (ఎఫ్.ఆర్.ఎస్), లైవ్ నెస్ అథ్నెటికేషన్ ను తీసుకొనుటకు మండల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు, సెర్ప్ (ఐ.కె.పి) సిబ్బంది మునిసిపాలిటీల పరిధిలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మెప్మా సిబ్బందిని "వెరిఫికేషన్ ఆఫీసర్లు" గా నియమించడం జరిగినది. పెన్షన్ తీసుకుంటున్న లబ్దిదారులు లైవ్ నెస్ అథ్నెటికేషన్ కు సహకరించి, మరణించిన వారిని పెన్షన్ జాబితా నుండి తొలగించి, వారి స్థానంలో కొత్త పెన్షన్లు జారీ చేయుటకు గాను ప్రభుత్వం కసరత్తు చేయుచున్నది. ఇట్టి అంశము నందు ఎటువంటి సందేహాలు ఉన్న సంభందిత మండల కార్యాలయమును జిల్లా స్థాయి లో ఉన్న డి.ఆర్.డి.వి కార్యాలయము లో పెన్షన్ విభాగమును సంప్రదించగలరని తెలియచేసినారు. ఇట్టి కార్యక్రమమునకు పెన్షన్ తీసుకుంటున్న లబ్దిదారులు లైవ్ నెస్ అథ్నెటికేషన్ కొరకు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## బీటీపీఎస్ బూడిద నుంచి ప్రజలను కాపాడండి

**- మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర**

**పినపాక, ప్రభాతవార్త, మే 16:**

పినపాకమణుగూరు మండలాల మధ్య నిర్మించిన బీటీపీఎస్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న బూడిద కారణంగా పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిటిపిఎస్ ప్లాంట్‌ను కాలం చెల్లిన పాత పద్ధతుల్లో నిర్వహించడం వల్ల వాతావరణ కాలుష్యం రోజురోజుకు పెరుగుతోందన్నారు. ప్లాంట్ నుంచి వచ్చే బూడిద గ్రామాలపై కురుస్తుండటంతో ప్రజలు శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. ఉదయం సమయంలో గ్రామాలన్నీ బూడిదతో కప్పుకుపోతుండటంతో ప్రజలు బయటకు రావడానికే ఇబ్బందులు పడుతున్నారన్నారు.చెరువులు,కాలువలు బూడిదతో నిండిపోవడంతో ఆ నీరు వ్యవసాయానికి పనికిరాకుండా పోతోందని,దీనివల్ల రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు.పంటలు సరిగా పండక రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల బాధలను గమనించకుండా నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని అయన మండిపడ్డారు. బీటీపీఎస్ నుంచి వచ్చే సీఎస్ఆర్ నిధులను స్థానిక గ్రామాల



అభివృద్ధికి వినియోగించడం లేదని ఆరోపించారు.కనీసం రోడ్ ల వెంట మొక్కలు నాటడం,కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టడం వంటి పనులు సైతం చేయడం లేదని విమర్శించారు.బీటీపీఎస్ ప్లాంట్ కారణంగా ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని, వాతావరణంలో తేమ శాతం తగ్గిపోతుందని అన్నారు. కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని,ఎంతమంది ప్రాణాలు పోతే ప్రభుత్వం స్పందిస్తుందని ప్రశ్నించారు.ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే గ్రామాల వారీగా కొత్త కమిటీలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కాలుష్య నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్లాంట్‌ను మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో స్థానిక గ్రామస్తులు, రైతులు,ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తమ సమస్యలను వివరించారు.సమావేశంలో రిటైర్డ్ సైనికులు భాస్కర్ రెడ్డి,మనిధర్, కుందూరు,మురళి,గిరిజన ఆదివాసీ అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు కోమరం శ్రీను పాల్గొన్నారు.




## మణుగూరు ఏరియా ఎస్వో టూ జీఎం శ్రీనివాస చారికి ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 16:**

సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో శనివారం ఏరియా ఎస్వో టూ జీ ఎం బి.శ్రీనివాస చారిని ఘనంగా సన్మానించారు. మణుగూరు ఏరియా బీసీ లైజన్ ఆఫీసర్‌గా నియమితులైన సందర్భంగా స్థానిక జీఎం ఆఫీస్, లో శ్రీనివాస చారికి పూల గుచ్చాలుఅందజేసి శాలువాలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా బీసీ అసోసియేషన అధ్యక్షులు సాయిల సురేష్, ..జనరల్ సెక్రటరీ ఇందూరి శంకర్,వి



వెంకటరత్నం, పి శ్రీనివాస్, జే శ్రీనివాస్, షేక్ మహబూబ్ జానీ, జి ఉపేందర్, రామకృష్ణ, మల్లేష్, ఎన్ సురేష్, కే.సుమంత్, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతంకు కృషి చేయాలి

**- ఎంపీటీసీ ,జెడ్పీటీసీ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 16:**

ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, రాబోయే ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు.ఆయన శనివారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సమావేశం దుర్గాల సుధాకర్, జక్కుల రాజబాబుఅధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమితి సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ప్రజా సమస్యల కోసం నిత్యం అలుపెరగని పోరాటాలు కొనసాగిస్తూ ప్రజా సమస్యల ఎజెండాగా పనిచేస్తూ కార్మిక ,కర్షక ,రైతాంగ ,విద్యార్థి మహిళ ,యువజన సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తూ పార్టీ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో సిపిఐ పాత్ర ఎనలేనిదని ఒకప్పుడు ఎమ్మెల్యే, ఎంపీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సొసైటీ చైర్మన్లు, గెలుచుకున్న చరిత్ర సిపిఐ పార్టీదని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాలరాయాలను చూస్తుందని, నేడు రాష్ట్రంలో వడ్లు కొనే పరిస్థితి లేకుండా తయారైందని



అన్నారు. ..ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల దగ్గర నుండి నేరుగా వడ్లను కొనుగోలు చేయాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రాథమిక సహకార ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందన అన్నారు. ఈ సమావేశం లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు ,రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి ,నరాటి ప్రసాద్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్షి ్మకుమారి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, జిల్లా సమితి సభ్యులు వై రామ్ గోపాల్, ఎడారి రమేష్, సోందే కుటుంబరావు, సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కె సర్వర్, మంగి వీరయ్య, కామిశెట్టి రామారావు, గడ్డం వెంకటేశ్వర్లు,తోట రమేష్ ,చింతల దశరథం కొత్తపల్లి సీతారాములు, వేర్పుల నరేష్,ఎస్వి నాయుడు, పులిగల రమేష్, బాడిస సతీష్, నోముల రవి, వజా.. వెంకటేశ్వర్లు, ఎలుక రాఘవులు, కనితి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలి

**- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 16:**




పెంచినటువంటి పెట్రోల్ ,డీజిల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారంమణుగూరులో సిపిఐ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలు పట్టుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలలో పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు పెంచమని ఎన్నికలు అయిపోయిన వెంటనే పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు వెంటనే పెంచడం సరైన విధానం కాదని అన్నారు. నరేంద్ర మోడీ మరల అధికారంలోకి చేతబడిన తర్వాత పేద వర్గాల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ విధానాలు మార్చుకోవాలని ఎన్నికల ముందు దేశ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేకుంటే ప్రజా అగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం,కల్లూరు వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్ ,మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి,జిల్లా సమితి సభ్యులు మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు వై.రామ్ గోపాల్,ఎడారి రమేష్, సోందే కుటుంబరావు సీనియర్ నాయకులు గడ్డం మనోహర చారి, తోగటి కుమార్,ఎస్కె సర్వర్, తోట రమేష్, కామిశెట్టి రామారావు, ఎస్కె సర్వర్, గడ్డం వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు, వేల్పుల నరేష్, ఎస్వీ నాయుడు , పులిగల రమేష్ , బాడిస సతీష్ నోముల రవి, వజ్జా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో క్వార్టర్స్ కౌన్సిలింగ్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 16:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పివి కాలనీలోని ఎంసి క్వార్టర్స్, స్పెషల్ డి ,టీ 2 టైప్ అండ్ ఆర్డినరీ డి ఛేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్ ప్రక్రియను శనివారం పైలట్ కాలనీ, ఎంవిటిసి నందు హౌస్ ఎలట్మెంట్ కమిటీ ద్వారా నిర్వహించారు.ఏరియా సింగరేణి ఉద్యోగులు కుటుంబ సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న క్వార్టర్స్ కు బదులు ఖాళీగా ఉన్న ఎంసి క్వార్టర్స్ ను కేటాయింపు కొరకు 36 క్వార్టర్లకు గాను 39 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 25 మంది ఆప్షన్ చేసుకున్నారని ఏరియా జనరల్ మేనేజర్ జి దుర్గం రామ చందర్ ఆదేశాల మేరకు చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించి సీనియారిటీని పరిగణలోకి తీసుకొని ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను అధికారికంగా కేటాయించడం జరిగిందని ఏరియా ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి తెలిపారు. అనంతరం స్పెషల్ డి, టి2 టైప్, ఆర్డినరీ డి ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కేటాయింపు కొరకు 48 క్వార్టర్లకు గాను దాదాపు 49 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 15 మంది ఆప్షన్ చేసుకున్నారని వీరికి త్వరలో క్వార్టర్ అలాట్మెంట్ ఆర్డర్స్ అందజేస్తామని



ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజి ఎం(పర్సనల్) ఎస్ రమేష్, డిజిఎం(సివిల్) జి.శివ ప్రసాద్ , గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వర్ , ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీ వి.కృష్ణం రాజు,ఎంవిటిసి మేనేజర్ జి. నాగేశ్వర రావు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, బి. రాజేశ్, జి. వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ఏర్పాటుపై ఆర్ అండ్ బి శాఖ కీలక ప్రకటన

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 16;**

అశ్వాపురం మండల కేంద్రంలో సెంటర్ డివైడర్ మీద విగ్రహాల ఏర్పాటు పై రోడ్డు,భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ కీలక ప్రకటన చేశారు.అశ్వాపురం మండల పరిధిలోని రహదారి డివైడర్లు పై కొన్ని ప్రాంతాలలో అనుమతి లేకుండా విగ్రహాలు, నిర్మాణాలు ఏర్పాటు చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని,ఇటువంటి ఆక్రమణలు తెలంగాణ హైవేస్ యాక్ట్,1961 ప్రకారం నేరం కిందకు వస్తాయని, ఇవి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించి ప్రమాదాలకు దారితీస్తాయన్నారు.అలాగే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎటువంటి ఆక్రమణలు తొలగింపైనా తగిన నోటీసు, విచారణ ద్వారా చేపట్టాల్సి ఉంటుందని,ఈ నేపథ్యంలో రోడ్లు భవనాల శాఖ, అశ్వాపురం సబ్ డివిజన్ వారు గుర్తించి సెంటర్ డివైడర్ పై ఏర్పాటు చేసిన విగ్రహాల ప్రతిష్టాపన నిర్వాహకులకు 7 రోజుల షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు.నోటీసులో పేర్కొన్న గడువులోపు సదరు విగ్రహాలను స్వయంగా తొలగించుకోవాల్సిందిగా కోరామని,నిర్ణీత గడువులోపు స్పందించని పక్షంలో, తెలంగాణ హైవేస్ యాక్ట్ సెక్షన్ 12 13 ప్రకారం శాఖ సిబ్బంది మరియు పోలీస్ సహకారంతో విగ్రహాలను తొలగించి, అందుకు అయిన ఖర్చును సంబంధిత వ్యక్తుల నుండి వసూలు చేయడం జరుగుతుందన్నారు.ప్రజలందరూ రహదారుల భద్రత దృష్ట్యా సహకరించాలని, ఎవరైనా అక్రమ ఆక్రమణలు చేసినట్లు గమనిస్తే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు.

# నిరుపేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**ఇల్లందు అర్బన్, మే 16, ప్రభాతవార్త:**





తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వంలో నిరుపేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని, రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఉండడానికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు దఫాలుగా ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని, నాలుగు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పూర్తి నాణ్యతతో లబ్ధిదారులు దగ్గరుండి పనులను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోళ్ళ సూర్యం , 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, 20 వార్డు కౌన్సిలర్ ఎండి జాఫర్, మాజీ వార్డు కౌన్సిలర్ అంకె పాక నవీన్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ కుమార్ పాసి, మాదాసు సుమన్, ఆలేటి చిన్ని, పొట్ల శ్రీను, కోలపురి ఝాన్సీ, తోకల అశోక్, దోరేపల్లి మమత, రాజు, బమాండ్ల రమేష్, శ్రీకాంత్, నాయిని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

**- బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ డిమాండ్**

**ఇల్లందు అర్బన్, మే 16, ప్రభాతవార్త:**





సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం మున్సిపల్ సింగరేణి హమాలి కార్మికుల సమావేశం పార్టీ పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు చంద్ర అరుణ, టీయూసీఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడారు. హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. 17 ఏళ్ల మైనర్ బాలికపై మద్యం తాగించి లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చినప్పటికీ, పోలీసులు ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. గతంలో కూడా ప్రచార మాధ్యమాల్లో తోటి విద్యార్థులపై దాడులు చేసిన ఘటనలకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని, వాటిని కూడా పరిగణనలోకి తీసుకొని పోక్సో కేసుతో పాటు రౌడీ షీట్ ఓపెన్ చేయాలని కోరారు. సాధారణంగా మైనర్ బాలికపై అఘాయిత్యాల కేసుల్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకుంటారని తెలిపారు. అయితే బండి భగీరథ్ కేసులో మాత్రం పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులో ఎఫ్ఐఆర్ నమోదై ఎనిమిది రోజులు గడిచినా, ఇప్పటివరకు కనీసం విచారణకు కూడా పిలవకపోవడం అధికార దుర్వినియోగానికి నిదర్శనమని అన్నారు. అధికారంలో ఉన్న వారి విషయంలో పోలీసులు ఒకలా, సామాన్యుల విషయంలో మరోలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని, అలాగే తన పదవిని అడ్డుపెట్టుకొని కేసును ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి. సీతారాములు, నాయిని కృష్ణకుమార్, భారతి, శ్యామ్, బి. వెంకటేశ్వర్లు, ఉమా సంధ్య, జి. రాజేశ్వరి, జమున, గంగా, దుర్గ, బాబురావు, తరుణ్, లింగమూర్తి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్

**- సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్**

**- క్రికెట్ టోర్నమెంట్**

**- ఆళ్లపల్లి గుండాల మండలం వారికే పరిమితం**

**- మొదటి బహుమతిగా సర్పంచ్ 15, 116**

**- రెండో బహుమతిగా జార భాస్కర్ 10,116**



**ఆళ్లపల్లి 16 మే ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో రామంజి గూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ యూత్ ఆధ్వర్యంలో సమ్మర్ కప్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం 16 తారీకు నుండి ఏర్పాటు చేయడం జరిగిందని పంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలు ఆడడంతోనే మానసిక శారీరక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకు, వ్యసనాలను అలవర్చుకోకుండా క్రీడలు దోహతా పడతాయని వారన్నారు. దీనితో పాటుగా మొదటి గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా గ్రామపంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్15 2016 ఇవ్వడం జరుగుతుందని రెండో బహుమతిగా జార భాస్కర్ 10116 ఇవ్వబడుతుందని బహుమతులతో పాటు షీల్డ్ కూడా ఇవ్వడం జరుగుతుందని బెస్ట్ బ్యాట్ మెన్ బెస్ట్ బౌలర్ కి కూడా బహుమతులు ఇవ్వబడునని క్రికెట్లో పాల్గొనే వారు ఏ గ్రామ పంచాయితీ నుంచి టీం గా ఇచ్చినవారు ఆ గ్రామపంచాయతీ టీమ్ లోనే ఆడాలని ఒక గ్రామ పంచాయతీ వాళ్లు వేరే గ్రామపంచాయతీ వారి టీం లో కలవకూడదని అన్నారు. గ్రామపంచాయతీ యూత్ ను సంప్రదించి ఎంట్రీ ఫీజు ..1000 కట్టాలని వారన్నారు. ప్రత్యేక ముఖ్య అతిథులుగా ఎస్ఐ సోమేశ్వరరావు పాల్గొంటారని ఈ క్రికెట్ టోటోర్నమెంట్ కి దాతలుగా గ్రామపంచాయతీ కార్యదర్శి అన్వేష్ గ్రామ పెద్దలు పటేల్ బక్కయ్య సహకరిస్తున్నారని అన్నారు . ఈ క్రికెట్ టోర్నమెంట్ కి యూత్ ఈసం అనిల్ గొగ్గెల శేఖర్ పూనెం మధు వానపాకుల ప్రశాంత్ పఠాన్ సాదిక్ ఖాన్ తదితరుల పాల్గొంటారని అన్నారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# తల్లి స్మారకార్థం 200 మందికి అన్నదానం

**- సాజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మటన్, సాంబార్, అన్నం పంపిణీ**

**ఇల్లందు అర్బన్, మే 16, ప్రభాతవార్త:**



ఇల్లెందు మండలం రాజీవ్ నగర్ గ్రామపంచాయతీకి చెందిన వీరబోయిన అంజయ్య తన మాతృమూర్తి కీర్తిశేషులు శ్రీమతి వీరబోయిన లింగమ్మ పెద్దకర్మ సందర్భంగా, ఆమె స్మారకార్థంగా 200 మందికి సరిపడా మటన్ సాంబార్ అన్నాన్ని సాజన్ దివ్యాంగులు మరియు వృద్ధుల మానవ సేవ ట్రస్ట్‌కు అందజేశారు. దాతలు అందించే ప్రతి మెతుకు అన్నాన్ని అర్హులైన వారికి చేర్చడమే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు దాత అందించిన ఆహారాన్ని వృథా కాకుండా ఇల్లెందు పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, దేవాలయాల పరిసరాలు, రోడ్ల పక్కన ఆశ్రయం లేక ఆకలితో ఉన్న నిరుపేద వికలాంగులు, ఆధారం లేని వృద్ధులు, అభాగ్యులను స్వయంగా గుర్తించి ప్రేమతో భోజనం పంపిణీ చేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ట్రస్ట్ సభ్యులు సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు. భోజనం అందుకున్న వారి ముఖాల్లో కనిపించిన ఆనందం తమ సేవకు నిజమైన గుర్తింపని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. భోజన పంపిణీకి ముందు కీర్తిశేషులు లింగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. "అన్నదానం మహాదానం" అనే నానుడిని నిజం చేస్తూ సాజన్ దివ్యాంగులు మరియు వృద్ధుల మానవ సేవ ట్రస్ట్ గత ఆరు నెలలుగా వందలాది మంది ఆకలిని తీర్చేందుకు సేవలు అందిస్తోందని తెలిపారు. తల్లి పేరు మీద అన్నదానం చేసి ట్రస్ట్ సేవా కార్యక్రమానికి సహకరించిన వీరబోయిన అంజయ్య కుటుంబానికి ట్రస్ట్ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దకర్మలు, వర్ధంతులు, పుట్టినరోజులు, పెళ్లిరోజులు వంటి కార్యక్రమాలను సాజన్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తే అభాగ్యులకు ఒకపూట భోజనం అందించవచ్చని ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.



# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బాలగాని గోపీకృష్ణ గౌడ్ నియామకం

**ఇల్లందు అర్బన్, మే 16, ప్రభాతవార్త:**



బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బీజేపీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపీకృష్ణ గౌడ్‌ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియమించారు. గతంలో పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తన వంతు పాత్ర పోషించిన గోపీకృష్ణ గౌడ్‌కు పార్టీ నాయకత్వం ఈ బాధ్యతలు అప్పగించింది. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అలాగే సహకరించిన పార్టీ పెద్దలందరికీ బాలగాని గోపీకృష్ణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**అశ్వారావుపేట అర్బన్, మే 16 (ప్రభాతవార్త):** అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని నారాయణపురం, దురదపాడు గ్రామాలలో రైతు ముంగిట్లో





శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, శ్రవణ్ కుమర్, డాక్టర్ శిరీషలు పాల్గొని ఆయిల్‌పామ్ సాగులో శాస్త్రీయ పద్ధతుల ప్రాముఖ్యత, అధిక దిగుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన మెళకువలు, సమగ్ర పోషక నిర్వహణ మరియు నీటి వినియోగ సామర్థ్యంపై రైతులకు వివరించారు. యూరియాను భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా తగిన మోతాదులో దఫాలుగా కొద్దికొద్దిగా వేసుకోవడం ద్వారా పంట ఏపుగా పెరిగి నాణ్యమైనటువంటి దిగుబడును రావటంతో పాటు, చీడపీడల ఉధృతి కూడా తగ్గి తద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ లబ్ధిదారుల అథంటిగేషన్ ఫొటోలు

**తల్లాడ, మే 16, (ప్రభాతవార్త**



మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో చేయూత పథకం క్రింద లబ్ధిదారుల ఫేస్ అథంటికేషన్ ఫొటోలను పంచాయితీ కార్యదర్శి షేక్ సిద్దిఖ్‌మియా ఆధ్వర్యంలో కొనసాగించారు. ముందస్తుగా లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఫేస్ అథంటిగేషన్ శ్రీకారం చుట్టడంతో కార్యదర్శి లబ్దిదారులను పిలిచి, ఈ కార్యక్రమం చేపట్టారు.

## విద్యా వారోత్సవాలలో విద్యార్థులకు డ్రాయింగ్, నృత్య ప్రదర్శన

**పోటీలు ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన ఎంఈఓ వెంకట్**

**కామేపల్లి, మే 16 (ప్రభాతవార్త):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరవ రోజు శనివారం"ఆర్ట్, క్రాఫ్ట్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్" కార్యక్రమాలను కామేపల్లి మండలంలో నిర్వహించారు.కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పీఎంశ్రీ పాఠశాలలో విద్యార్థుల చే రూపొందించిన డ్రాయింగ్లు, వివిధ పోటీ పరీక్షలు,నృత్య ప్రదర్శనలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.వెంకట్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.జ్యోతి,ఉపాధ్యాయులు,సిబ్బంది, సీఆర్పీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం: ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, మే 16 (ప్రభాతవార్త):** అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో ముందుండే ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రముఖ వైద్య సంస్థ నిమ్స్ ఆసుపత్రిను



సందర్శించిన ఆయన, అక్కడ చికిత్స పొందుతున్న అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన పలువురు రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున అందుతున్న వైద్య సహాయం, చికిత్సల పురోగతి, వైద్య సదుపాయాలపై వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. ములకలపల్లికి చెందిన గట్టిగొర్ల మహాలక్ష్మమ్మ, చంద్రుగొండ మండలం అనంతారం తండాకు చెందిన బానోత్ దినేష్‌కి అత్యవసర వైద్య చికిత్సల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన చెరొక రూ.2.50 లక్షల చొప్పున మొత్తం రూ.5 లక్షల ఎలఓసి చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామానికి చెందిన ఇనుముల లక్ష్మయ్య, అన్నపురెడ్డిపల్లి మండలం బుచ్చన్నగూడెం గ్రామానికి చెందిన పామర్తి సుస్మిత, దమ్మపేట మండలం లచ్చాపురం దిబ్బగూడెం గ్రామానికి చెందిన గురింద గోపాలరావుని ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన పరీక్షలు చికిత్సలు ఆలస్యం కాకుండా చూడాలని వైద్యులను కోరారు.

## ముందస్తు విత్తనాలు చల్లకండి ఏడిఏ

**తల్లాడ, మే 16, (ప్రభాతవార్త** రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు మేరకు ముందస్తుగా పత్తి విత్తనాలు వేసుకోవద్దని సత్తుపల్లి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వి. శ్రీనివాసరెడ్డి కోరారు. శనివారం నారాయణపురంలో ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈఓ ఎస్‌కె. కౌసర్‌తో కలిసి రైతులకు పత్తి విత్తనాలు చల్లడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థిరమైన వర్షపాతం నమోదై భూమిలో తగిన తేమ ఏర్పడ్డ అనంతరమే రైతులు పత్తి విత్తనాలు విత్తడం శ్రేయస్కరం అన్నారు. విత్తే ముందు సరిపడ తేమ, అనుకూల ఉష్ణోగ్రతలు అవసరమని గుర్తు చేశారు. స్వల్ప వర్షం పడిన వెంటనే విత్తనాలు విత్తితే మొదటి మొలక వచ్చినా తరువాత తేమ అందక మొక్కలు ఎండిపోయే ప్రమాదముందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గొడుగునూరి లక్ష్మీరెడ్డి, వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సీతారామిరెడ్డి పాల్గొన్నారు.



## స్మైల్ ఆల్వేస్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**దమ్మపేట, మే 16, (ప్రభాతవార్త):** స్మైల్ ఆల్వేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతం పూసుకుంటలో శనివారం పేదలకు ఉచిత నిత్యావసరాలు పంపిణీ చేశారు. సుమారు 10 గ్రామాలలోని 400 కుటుంబాలకు ఉచితముగా 15 రోజులకు సరిపడ నిత్యావసరాలు సరుకులు బియ్యం, పప్పులు, ఉప్పు, కారం పొడి, పసుపు, నూనె అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ కోడి సుదామనుడు మాట్లాడుతూ గత కోవిడ్ సమయం నుండి ఈ ప్రాంత పేద గిరిజనులకు ప్రతి సంవత్సరం వేసవి కాలం,వర్షా కాలంలో సహాయం చేస్తూ వస్తున్నామన్నారు. ఈ సహాయం వారికి ఆకలిని తీర్చడం కోసం, ఆరోగ్యాన్ని కాపాడటం కోసం ఎంతో ఉపయోగకరము గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలీషా, కెవిన్ తదితరులు పాల్గొన్నారు.






## ఆలయంలో ప్రత్యేక పూజలు

**దమ్మపేట రూరల్ మే 17 (ప్రభాతవార్త) :** దమ్మపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కక్కిరాల రమేష్



తన జన్మదినం సందర్భంగా శనివారం అయ్యప్ప స్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు కక్కిరాల రమేష్ ను శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దారా మాధవరావు, శ్రీనివాసరావు, వార్డు సభ్యులు ధారా రాము, భవాని కృష్ణ యాదవ్, పానుగంటి రాంబాబు, ఆలయానికి విచ్చేసిన భక్తులు కక్కిరాల రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కళలతో నైపుణ్యం పెరుగుతుంది:హెచ్ఎం హరిత

**అశ్వారావుపేట టౌన్, మే 16 (ప్రభాతవార్త):** కాగితపు కళతో నైపుణ్యం పెరుగుతుందని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. విద్యా




వారోత్సవాలలో భాగంగా పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక అవసరాల విద్యార్థులకు కళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాగితపు కళను వినియోగించి విద్యార్థులు ఏకాగ్రత సృజనాత్మకతను పెంపొందించుకుంటున్నారని అంతేకాకుండా కళ ద్వారా వ్యక్తిత్వ లక్షణాలు పెంపొందించుకుంటున్నారని కాగితపు కళద్వారా గణిత భావనలు కూడా అలవడతాయని అన్నారు. విద్యార్థులు రంగు కాగితాలతో వివిధ రకాల ఆకృతులను తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరా చార్యులు, రామ్‌మోహన్, పాఠశాల సహాయకులు కిషోర్, నర్సింహారావు, కట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ..

**- పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని నినాదాలు...**

**సత్తుపల్లి మే 16 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, పై ధరలు పెంచటాన్ని నిరసిస్తూసత్తుపల్లి పట్టణం లో శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయిదయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల ఆదేశాలు మేరకు శనివారం కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బీజేపీ కేంద్రం ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్ రేట్లు పై నిరసన వ్యక్తం చేస్తూ సత్తుపల్లి అంబేద్కర్ విగ్రహం నుండి బాలాజీ థియేటర్ మీదుగా బస్టాండ్ రింగ్ సెంటర్ వరకు సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగింది. భారతదేశ ప్రజలపై పెంచిన పెట్రోల్, డీజిల్ రేట్లు వలన ప్రజలకు తీవ్ర ప్రభావం, భారం పడుతుంది అని బీజేపీ కేంద్ర మొండి వైఖరి పై నిరసన తెలుపుతూ బిజెపి డౌన్ డౌన్, నరేంద్ర మోడీ డౌన్ డౌన్, పెంచిన ధరలు తగ్గించాలని, అంటూ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ




కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమలపాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సందీప్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ సొసైటీ అధ్యక్షుడ చల్లగుళ్ల కృష్ణయ్య, సీనియర్ నాయకులు చల్లగుండ్లనరసింహారావు పింగళి శామ్యూల్ , ఎండి కమల్ పాషా, బత్తుల భరత్, నాగళ్ళ నాగేశ్వరరావు, నాగళ్ళ ప్రసాద్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుకు జేవిఆర్ విద్యార్థులు ఎంపిక..

**సత్తుపల్లి మే 16 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర డిగ్రీ విద్యార్థుల కొరకు ఉన్నత విద్యా కమిషనర్ వారు నిర్వహిస్తున్న జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుకు జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నాలుగు విభాగాలలో ఎంపిక కావడం జరిగిందిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలలో నుండి 309 ప్రాజెక్టులను సమర్పించగా వాటిలో జేవియర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సమర్పించిన చరిత్ర ఆంగ్లం జంతు శాస్త్రం రసాయన శాస్త్రం విభాగాలలో స్టడీ ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం విశేషం అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులలో పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించుటకు ఇటువంటి స్టడీ ప్రాజెక్టులు ఎంతగానో దోహదం చేస్తాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ గోపి అన్నారు. ఒకే సంవత్సరంలో



నాలుగు విభాగాలలో విద్యార్థులు ఎంపిక కావడం కళాశాలకు ఎంతోగర్వకారణం అని అన్నారు. ఈ విధంగా విద్యార్థులు ఎంపికకావడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన అభినందించారు. ఎంపికైనటువంటి స్టడీ ప్రాజెక్టులను జూన్ మొదటి వారం విద్యార్థులుహైదరాబాదులో ప్రజెంటేషన్ ఇస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఏరియాలో పర్యటించనున్న మల్టీ డిపార్ట్మెంట్ టీం..

**- విలేకరుల సమావేశంలో వివరించిన జిఎం శ్రీనివాస్..**

**సత్తుపల్లి మే 16 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియాలో ఓపెన్ కాస్ట్ గనులు, జేవిఆర్ సిహెచ్ పి లను ఈనెల 19, 20, 21, తేదీల్లో మల్టీ డిపార్ట్మెంట్ టీం పర్యటించ నున్నట్లు సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తెలిపారు. మూడు రోజులు పాటు సింగరేణి ఏరియాలో పర్యటించే మల్టీ డిపార్ట్మెంట్ టీం ప్రస్తుత సంవత్సరంలో సంస్థ నిర్దేశించినబొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, రవాణా పూర్తి చేసేందుకు కార్మికులను, సూపర్వైజర్స్, ఆఫీసర్లను, సమాయత్తం చేయటానికి ఈ టీం విస్తృతంగా పర్యటించనుంది. సత్తుపల్లి జియం క్యాంప్ ఆఫీస్ లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిఎం చింతల శ్రీనివాస్వివరించారు. ఈ మల్టీ డిపార్ట్మెంట్ల టీమ్ కంపెనీ లో గత సంత్సరం సాధించిన ఉత్పత్తి వివరాలను, ఈ సంత్సరం సాధించవలసిన సంస్థ వ్యాప్తంగా 65.00 మిలియన్ టన్నులు ఉత్పత్తి లక్ష్యలను, సంస్థ లో ని సవాల్ అధిగామిస్తూ సత్తుపల్లి ఏరియా లో జే వి ఆర్ ఓసీ లో 110 లక్షల టన్నులు, కిష్టారం ఓసీ 24 లక్షల టన్నులు, జే వి ఆర్ సి హె పి కి నిర్దేశించిన 134 లక్షల టన్నులు రవాణా లక్ష్యలను సాధించే దిశగా కార్మికులను, సూపెర్వైజర్స్ ని, ఆఫీసర్లని సమయాత్తం చేయటానికి మల్టీ డిపార్టుమెంటు టీమ్ యొక్క ఉదేశ్యం అని వివరించారు. ఈ నెల 19, 20, 21 తారీఖులలో మల్టీ డిపార్ట్మెంట్ల టీమ్



సమావేశం జే వి ఆర్ ఓసీ లో, కిష్టారం ఓసీ లో, జే వి ఆర్ సి హె పి, లోనిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ టీమ్ లో సభ్యులు ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్, డీజీమ్ (ఈ యం) కె సోమశేఖర రావు , ఏజీఎం(ఎఫ్ ఏ) భీభాత్స , పర్సనల్ మేనేజర్ యల్. తిరుపతి , డిజియం (ఐ ఈ) యన్. యోహాన్ , అడిషనల్ మేనేజర్, కె. సత్యనారాయణ రాజు లుఉంటారని జిఎం తెలిపారు. అనంతరం జే వి ఆర్ ఓసి, కిష్టారం ఓసి, జే వి ఆర్ సి హె పి, విభాగలలో పనిచేస్తున్న ఆఫీసర్ల, యూనియన్ ప్రతినిధులు, ఉత్తమ ఉద్యోగులతో సమావేశం లో వారి సలహాలును, సూచనలు స్వీకరించటం జరిగింది. ఈ సమావేశం లో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ సభ్యులు, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ , జే వి ఆర్ ఓసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ డి శ్రీనివాసరావు, జే వి ఆర్ ఓసీ, ఎస్ ఓ యం బి. రాజేశ్వరరావు, కిష్టారం ఇంచార్జి మేనేజర్ వి. బాబు , ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ సత్యనారాయణ , బ్రాంచ్ సెక్రటరీ, ఏఐటీయూసీ యస్. సుధాకర్ , ఐఎన్టీయూసీ ఏరియావైస్ ప్రెసిడెంట్, బి కోటేశ్వరరావు , వెల్ఫేర్ అధికారి కె. శ్రీనివాస్, వివిధ డిపార్ట్మెంట్ల ఆఫీసర్లు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

**- ఎన్నికల అనంతరం భారం మోపడం మోడీ ప్రభుత్వ దివాళా కోరు చర్య**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య**

**అశ్వాపురం,ప్రభాతవార్త మే 16;**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డిజిల్ పై 3 రూపాయలు పెంచడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డీజిల్, పెట్రోల్ దరల పెరుగుదల వల్ల నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతాయని దీని వల్ల సామాన్య ప్రజలు పై అధిక



భారం పడుతుందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో ఎన్నికల అనంతరం బిజెపి సర్కారు రేట్లు పెంచుతుందని రాహుల్ గాంధీ చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల జరిగిన అనంతరం మోడీ ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి ప్రజలపై భారాన్ని మోపడం వారి ప్రభుత్వ దివాళా కోరు చర్యకు నిదర్శనమన్నారు. కేంద్రంలో ని బిజెపి ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు కుంజా జాన్, సప్కా పిచ్చయ్య, సరిత, అమెర్ద ఉప సర్పంచ్ అంజిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాక రాములు, కందుల లక్ష్మణ్, బారాజు సంపత్, మాదినేని రాంబాబు, వెంకటేశ్వర్లు, వేముల విజయ్, తదితరులు పాల్గొన్నారు.




# "కుమ్మర కార్పొరేషన్" ఏర్పాటు చేయాలి...

**- తెలంగాణ కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్...**

**సత్తుపల్లి మే 16 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలబీసీకులాలకు చేతివృతి ధారల ఆర్థిక వికాసం కోసం ఆయా కులాలకు కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి వాటిక చైర్మెన్లను పాలకవర్గాన్ని నామినేట్ చేయడం హర్షణీయం అని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం 880/2014 ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ అన్నారు. సామాజికంగా ఆర్థికంగా విద్య ఉద్యోగ ఉపాధి పరంగా వెనుకబడిన కుమ్మర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోవడం విచారకరమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారాలోకి రావడానికి కుమ్మర కులస్తులు కృషి చేశారనిఇప్పటికైనా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంతరెడ్డికుమ్మర శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ పునరుద్ధరించాలని కుమ్మర కులస్తులకు కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని అనిల్ కుమార్ కోరారు. ప్రభుత్వం జరిపిన సమగ్ర కుల సర్వే ప్రకారం రాష్ట్ర జనాభాలో దాదాపు 6 లక్షల జనాభా ఉన్న కుమ్మం కులవృత్తిదారుల ఆర్థిక వికాసానికి ఉపాధి కల్పన యువతకు పనిలేక పేదరికం నిరుద్యోగం అకలిచావులో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం కుమ్మర్ల సమగ్రాభివృద్ధి కొరకు కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి కుమ్మర్లను గ్రామదేవాలయాల్లో పూజారులుగా నియమించి హిందూ సంస్కృతి ధర్మాన్ని రక్షి ంచాలనీ అనిల్ కుమార్ కోరారు. కుమ్మర వృత్తిదారులకు ఉచిత మట్టి సేకరణ ఉచిత కలప సేకరణ కుమ్మర వృత్తి ఉత్పత్తులను విక్రయించు కోవడానికి మున్సిపల్గ్రామపంచాయతిలో కాంప్లెక్సుల్లో స్థలము కేటాయింపు కొరకు జారీ చేసిన జి వోలను గ్రామ మండల జిల్లా స్థాయిలో అమలయ్యేట్లు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కుమ్మర శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ ను పునరుద్ధరించి ఫెడరేషన్ కు చైర్మెన్ పాలక వర్గాన్ని నియమించి 500 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించి కుమ్మర వృత్తిదారులను ఆదుకోవాలన్నారు. 50 సం" రాల వయసు దాటిన కుమ్మర కుల వృత్తిదారుల పెన్షన్ పథకం ప్రమాద బీమా పథకాలు వర్తింపచేసి కుమ్మరకులవృత్తిదారుల జీవన ప్రమాణాలు పెంచే చర్యలు చేపట్టి కుమ్మర్ల జీవితాలలో ఆర్థికవెలుగులు నింపాలనితెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంతరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# భారత జాతీయ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఖమ్మం జిల్లా కోశాధికారిగా షేక్ రంజాన్ బి ఏకగ్రీవంగా ఎన్నిక...

**వేంసూర్, మే 16, ప్రభాతవార్త:**



భారత జాతీయ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఖమ్మం జిల్లా మహాసభలు శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలానికి చెందిన షేక్. రంజాన్ బి ని జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పేదలు, మహిళా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ, మహిళా హక్కుల కోసం పోరాడుతున్న రంజాన్ బి ని కోశాధికారిగా ఎన్నుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. వేంసూరు గ్రామానికి చెందిన రంజాన్ బి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లో చేరి అనేక పోరాటాలకు నాయకత్వం వహించి, ఇళ్ల స్థలాల పోరాటం, గ్యాస్ కంపెనీ కోసం పోరాటం, డబుల్ బెడ్ రూమ్ వాసులకు మంచినీళ్ల ఏర్పాటు కోసం పోరాటం, సిసి రోడ్లు కోసం ధర్నాలు, ఒంటరి మహిళలకు పెన్షన్లు కావాలని, ఉపాధి కూలీల సమస్యలు, పేదలు, మహిళలు బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న రంజాన్ బి ఎన్నిక పట్ల, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు హర్ష వ్యక్తం చేశారు.

# రూ.6.55 కోట్లతో నిర్మించనున్న చెక్ డ్యామ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

**ఖమ్మంసూర్యాపేట జిల్లాలో 330 ఎకరాలకు సాగు జలాలు**

**రైతులను ఒప్పించేందుకు కౌన్సిలింగ్ నిర్వహించిన అధికారులు**

*నేలకొండపల్లి, మే 16 ప్రభాతవార్త:*

కట్టుకాచారం గ్రామం వద్ద రూ.6.55 కోట్లతో నిర్మించనున్న చెక్ డ్యామ్ నిర్మాణానికి సంబంధించిన అవసరమైన స్థలంను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు శనివారం స్థల పరిశీలన చేశారు. రా రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో



కట్టుకాచారం గ్రామం వద్ద పాలేరు ఏటి పై చెక్ డ్యామ్ ను నిర్మించేందుకు రూ.6.55 కోట్లను మంజూరు చేయించారు. ఈ మేరకు చెక్ డ్యామ్ నిర్మాణంకు అవసరమైన స్థలం ను పరిశీలించి ఎంపిక చేశారు. చెక్ డామ్ నిర్మాణానికి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ చెక్ డ్యామ్ వలన ఖమ్మం జిల్లాలో కట్టుకాచారం సూర్యాపేట జిల్లాలోని కొత్తగూడెం గ్రామాలలో భూగర్భజలాలు పెంచటంతో పాటు 330 ఎకరాల ఆయకట్టుకు సాగు జలాలు అందనున్నాయి. కాగా, ఓ రైతు చెక్ డ్యామ్ వలన తన పొలం కోతకు గురవుతుందని అభ్యంతరం చెప్పారు. ఈ మేరకు నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఇరిగేషన్ డీఈఈ మన్మధరావులు రైతుకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సోమవారం నాటికి సమస్య ను పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధనరావు, ఇరిగేషన్ ఏఈ నరేష్, సర్వేయర్ మదనమోహన్, కట్టు కాచారం సర్పంచ్ బీ.సైదులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. చెక్ డ్యామ్ కు నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు కృతజ్ఞతలు తెలిపారు.

# జూపెడలో 'ప్రజా దర్బార్' వినతికి సత్వర స్పందన

**తాగునీటి వనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు**

*తిరుమలాయపాలెం, మే 16(ప్రభాత వార్త)*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో జూపెడ గ్రామ ప్రజలు సమర్పించిన తాగునీటి సమస్య వినతిపై అధికారులు శనివారం తక్షణమే స్పందించారు. గ్రామస్తుల విన్నపం మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పుష్పలత, డివిజనల్ ఇంజనీర్ ఓం ప్రకాష్, అసిస్టెంట్ ఇంజనీర్ ఇందిర జ్యోతి నేరుగా జూపెడ గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారుల బృందం గ్రామంలోని ప్రధాన మంచినీటి బావి, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్, అంతర్గత పైప్‌లైన్ వ్యవస్థను నిశితంగా తనిఖీ చేసింది. ముఖ్యంగా ఎస్సీ కాలనీలోని తాగునీటి బావిని పరిశీలించి, స్థానికులతో మాట్లాడి నీటి ఎద్దడి సమస్యలను తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులకు తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూపెడ గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు లంజపల్లి శ్రీకాంత్, తిప్పారెడ్డి విజయ కృష్ణారెడ్డి, బొమ్మినపల్లి సంపూర్ణ, ఉపేందర్, గ్రామ పెద్దలు బొల్లికొండ రామచంద్రు, ఈడబోయిన నరేష్ తదితరులు పాల్గొని అధికారులకు సమస్య తీవ్రతను వివరించారు.



# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్షిప్

**ఖమ్మం జిల్లాకు ఆరు స్కాలర్షిప్‌ల కేటాయింపు**

*కూసుమంచి, మే 16 (ప్రభాతవార్త ) :*

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన పేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్షిప్‌లను ప్రకటించినట్లు ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్ రావు శనివారం తెలిపారు.రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాకు మొత్తం ఆరు స్కాలర్షిప్‌లు కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం దక్కే విధంగా ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో స్కాలర్షిప్ కేటాయించినట్లు పేర్కొన్నారు.కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి: ఖమ్మం నియోజకవర్గం - ఇంటర్, పాలేరు నియోజకవర్గం - 10వ తరగతి, మధిర నియోజకవర్గం - 10వ తరగతి, వైరా నియోజకవర్గం - ఇంటర్, సత్తుపల్లి నియోజకవర్గం - ఇంటర్, కల్లూరు - 10వ తరగతి ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్ రావు మాట్లాడుతూ, ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జీలు మండల అధ్యక్షులతో సమన్వయం చేసుకుని పేద, ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసి, పూర్తి ప్రొఫార్మాలతో జిల్లా కార్యాలయానికి పంపించాలని ఆయన సూచించారు. అలాగే ఎంపికైన విద్యార్థుల వివరాలను ముందుగా వాట్సాప్ ద్వారా పంపించాలని కోరారు.స్కాలర్షిప్‌లకు సంబంధించిన వివరాలు లేదా సందేహాల కోసం 9848675736 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పైలెట్ ప్రాజెక్టుగా కాకరవాయి గ్రామం ఎంపిక

**సమగ్ర భూ సర్వేతో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు**

**ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్**

*తిరుమలాయపాలెం, మే 16 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామాన్ని సమగ్ర భూ సర్వే నిర్వహణకు పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా గ్రామంలో భూ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రత్యేక అధికారిగా పాల్గొన్న ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న భూ సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు ఈ సమగ్ర భూ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా భూములు కొనుగోలు చేసినప్పటికీ కేవలం అనుభవదారులుగానే మిగిలిపోయిన రైతులకు, ఇప్పుడు పూర్తి స్థాయి యజమాన హక్కులు పొందే అవకాశం కలుగుతుందని వెల్లడించారు. ఆదివారం నుండి కాకరవాయి గ్రామంలో క్లస్టర్ల వారీగా సమగ్ర భూ సర్వే



చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు తమకు సంబంధించిన పాత పత్రాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, పాస్‌బుక్కు తదితర ఆధారాలతో సర్వే బృందాలకు సహకరించాలని ఆర్డీవో ఎన్. శ్రీనివాస్ కోరారు. గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి రైతు ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొని అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర భూ సర్వేతో భూ వివాదాలు తగ్గి రైతులకు స్పష్టమైన హక్కులు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లూథర్ విల్సన్, డిప్యూటీ తహసిల్దార్ సుధీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పవన్ కుమార్, లక్ష్మణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి అంజయ్య గౌడ్, తిరుమలాయపాలెం ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరావు, ఆర్.ఐ.లు, గ్రామ పరిపాలన అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కట్యూకారి శ్రీనివాస్ రెడ్డి, గుండాల లింగయ్య, నల్లగట్టు శ్రీనివాస్, నల్లగట్టు ఉపేందర్, గుండాల వెంకన్న, కొత్తపల్లి వెంకన్న, దంతాల బాలరాజు, భూక్యా శ్రీనివాస్, నల్లగట్టు శంకర్ తదితర గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకుల అభివృద్ధి ప్రోగ్రాం

*నేలకొండపల్లి, మే 16 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నందు శనివారం అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం (ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం) నిర్వహించినట్లు ఆకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలను పురస్కరించుకొని కృత్రిమ మేధ, నూతన ఆవిష్కరణల పై ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. కళాశాల వృక్షశాస్త్ర సహాయాచార్యులు డాక్టర్ ఎస్. శ్యాంప్రసాద్ అధ్యాపకులకు కృత్రిమ మేధ, నూతన ఆవిష్కరణల పై అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు.

# ప్రజా దర్బార్ దరఖాస్తులపై కదిలిన అధికారులు..

**రెవెన్యూ సమస్యల పరిష్కారానికై గ్రామాలకు సిబ్బంది..**

**క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్న రెవెన్యూ బృందాలు**

**ప్రతి దరఖాస్తును పరిశీలిస్తున్న తహసిల్దార్ సైదులు**

**కూసుమంచి మండలం జీళ్లచెరువు చౌటపల్లి దరఖాస్తుల పరిశీలన..**

*కూసుమంచి, మే 16(ప్రభాతవార్త ) :*

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిష్టాత్మకంగా ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం ముగిసిన నేపథ్యంలో రెవెన్యూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పట్ల అధికారులు గ్రామాలకు కదిలారు. శనివారం మండలంలోని జీల చెరువు చౌటపల్లి తదితర గ్రామాలలో భూ సమస్యలపై దర్బార్లో దరఖాస్తు చేసుకున్న రైతుల వద్దకు తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సర్వేయర్ ఇతర సిబ్బంది వెళ్లి క్షేత్రస్థాయిలో సంబంధిత దరఖాస్తుదారుని భూములను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ డి సైదులు మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు సమస్యను పరిశీలన చేస్తామని అందుకు తగిన పరిష్కారం చూపిస్తామని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల ప్రకారం ఇప్పటికే రెవెన్యూ సమస్యలపై మండలాన్ని రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజా దర్బార్లో రైతులు దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తులను పరిశీలించి ఇప్పటికే సిబ్బంది ద్వారా ఆయా రైతులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే శనివారం చౌటపల్లి జీలచెరువు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సంబంధిత రైతులతో మాట్లాడటం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న రైతులు ఎవ్వరూ కూడా అధైర్య పడద్దని, నిరాశ పడి అసహనం వ్యక్తం చేయొద్దని తెలిపారు. దరఖాస్తుల క్రమ సంఖ్య ప్రకారం అధికారులు రైతుల వద్దకు వచ్చి సమాచారం అందిస్తారని, సమాచారం అందిన రోజు సంబంధిత భూమికి హద్దులుగా ఉన్న రైతులు అందరూ అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రాము, జ్యోతి, సర్వేయర్ వెంకట్ ఇతర సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి





**జూన్ 24 నుంచి జులై 25 వరకు ప్రత్యేక సర్వే**

**ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి**

**ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**

కొత్తగూడెం, మే 16 ప్రభాతవార్త

జిల్లాలో జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతి, ఇంటింటి సర్వే ప్రక్రియపై సమీక్షి ంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి సంబంధిత అధికారులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా ఓటర్ల వివరాలను సేకరిస్తారన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15 నుంచి 22 వరకు ఇంటింటి సర్వే ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. జూన్ 24 నుంచి బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఫారాలను పంపిణీ చేసి వివరాలు నమోదు చేయాలన్నారు.

ప్రజలకు తమ పరిధిలోని బీఎల్ఓల పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్రం వివరాలు తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రముఖుల పేర్లు ఓటరు జాబితాలో లేకపోవడం వంటి పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఫారం6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ అయిన ఓటర్లు, మరణి ంచిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి రికార్డులను నవీకరించాలని తెలిపారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ సమా వేశాల మినిట్స్‌ను భద్రపరచాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై బూత్ లెవల్ అధికా రులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని ఆదేశించారు. ఐటీ బృందానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని, బీఎల్ఓలు మొబైల్ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించాలని తెలిపారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. గత సమావేశం నుంచి ఇప్పటివరకు 17 వేల మ్యాపింగ్ పూర్తి చేశామని వెల్లడి ంచారు. జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ప్రత్యే కంగా పర్యవేక్షి స్తూ ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుం డా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాజ కీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం కొనసాగిస్తూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. బీఎల్ఓలకు అవస రమైన శిక్షణ, సాంకేతిక సహకారం అందిస్తూ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసా ్తమని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీ వో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు సభ్యులకు రివార్డులు అందజేత

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, మే 16 ప్రభాతవార్త

ఇటీవల పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ క్యాడర్లకు చెందిన 10 మంది సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంజూరైన రివార్డులను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన చేతుల మీదుగా అందజేశారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సమయంలో వారి క్యాడర్ ను బట్టి తెలంగాణ ప్రభుత్వం రివార్డులను ప్రకటించింది.10 మంది సభ్యులకు గాను 55,60,000 రూపాయలను ఎస్పీ చెక్కుల రూపంలో అందజేశారు. ప్రత్యేక చొరవ తీసుకొని లొంగిపోయిన వారందరికి ప్రభుత్వం తరపున రావాల్సిన రివార్డు నగదును ఎస్పీ రోహిత్ రాజు అందజేశారు. రివార్డులను అందుకున్న వారిలో స్టేట్ కమిటీ మెంబెర్ 01,డివిజనల్ కమిటీ మెంబర్స్ 01, ఏరియా కమిటీ మెంబెర్స్ 06, దళ సభ్యులు 02 లు ఉన్నారు. ప్రస్తుతం వారి స్థితిగతుల గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.రివార్డులను అందుకున్న సభ్యులకు ఎస్పీ కొన్ని సూచనలను చేశారు.రివార్డుల ద్వారా అందుకున్న నగదును విలాసాలకు ఉపయోగించకుండా,సక్రమ పద్దతిలో జీవనోపాదికి ఉపయోగపడేలా వాటిని ఖర్చు చేసుకోవాలని సూచించారు. జిల్లా పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ చేయూత" కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోయిన మావోయిస్టులకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసంతో పాటు ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందిస్తున్నామని తెలియజేశారు.

## రెవెన్యూ భూమి బదలాయింపులో ఆంతర్యమేమిటి..?

మొదటి పేజీ తరువాయి..



కేటాయించడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఫారెస్ట్ వారికి కేటాయించిన రెవెన్యూ భూమిని ఫారెస్ట్ వారికి అప్పగించలేదు. కానీ ఇటీవల ఫారెస్ట్ అధికారులు గట్టిగా ఒత్తిడి చేయడం వలన రెవెన్యూ వారు ఆ భూమిలో చిన్న సన్నకారు రైతులు సాగులో ఉన్నారని సాకులు చూపిస్తూ బిజీ కొత్తూరు గ్రామానికి దగ్గరలో ఉన్న 997 సర్వేనెంబర్ లో సుమారు 150 ఎకరాల భూమి ఇప్పుడు అటవీ మొక్కలతో ఉన్న భూమిని ఫారెస్ట్ వారికి కేటాయించాలని ప్రయ త్నాలు జరుగుతున్నాయి .ఇదివరకే కేటాయించిన ప్రభుత్వ భూమిని వదిలేసి,దానిని స్వాధీనం చేసుకోకుండా రాబోయే రోజుల్లో ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడే 997 సర్వేనెంబర్ భూమిని ఫారెస్ట్ వారికి ఇవ్వడం వలన రేపు రాబోయే అవసరాలకు భూమి ఉండే అవకాశం లేదని,ఇప్పటికే ఈ 997 సర్వేనెంబర్ లో నవోదయ విద్యాలయానికి 30 ఎకరాల భూమిని కేటాయించడం జరిగి నిర్మాణం కూడా జరుగుతుందని,ఇలాగే రాబోయే కాలంలో ఈ ప్రభుత్వ రెవిన్యూ భూమిలో ఎన్నో ప్రభుత్వ సంస్థలు వచ్చే అవకాశం ఉందన్నారు. అధికా రులు గతంలో కేటాయించిన ప్రభుత్వ సీలింగ్ భూమిని ఫారెస్ట్ వారికి ఇవ్వాలని 997 సర్వేనెంబర్ లోని రెవిన్యూ భూమిని ఫారెస్ట్ వారికి ఇవ్వడానికి గ్రామస్తులు అంగీకరించబోమని తెలియజేశారు.

## పులుసుబొంత ప్రాజెక్టుకు అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు

మొదటి పేజీ తరువాయి..



త్వరితగతిన మంజూరు చేయాలని అధికారులు అందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ అండ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆయన శనివారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కలిసి పినపాక నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనులు, నిధుల మంజూరు తదితర అంశాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫారెస్ట్ క్లియరెన్స్‌కు (అటవీ శాఖ అనుమతులు) సంబంధించిన అన్ని అడ్డంకులను తొలగించేందుకు అధికారులతో చర్చించి, వేగంగా చర్యలు చేపట్టాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.మణుగూరు మండలంలోని రేగులగండి ప్రాజెక్టు ద్వారా సుమారు 2,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుందని ప్రస్తుతం ఈ పనులు సజావుగా సాగుతున్నాయని,గతంలో ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తుచేస్తూ మిగిలిన పనులను పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అశ్వాపురం మండల పరిధిలోని మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా సుమారు 16,000 ఎకరాలకు సాగునీరు అందించేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేశారని దాదాపు రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు ప్రస్తుతం అత్యంత వేగంగా జరుగుతున్నాయని,ఈ నెల చివరి నాటికి లేదా వచ్చే జూన్ నాటికి ఈ పనులు పూర్తి కానున్నాయని అన్నారు.ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తయిన వెంటనే రైట్ కెనాల్ కు నీటి విడుదల సాధ్యమవుతుందని అన్నారు.అయితే లెఫ్ట్ కెనాల్ పనులకు ఇంకా అదనపు నిధులు కావాల్సి ఉన్నందున, దానికి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అన్నారు. బూర్గంపాడు మండలంలోని దోమల వాగు చెరువును మినీ రిజర్వాయర్ (బ్యాలెన్సింగ్ రిజర్వాయర్)గా అభివృద్ధి చేయడం ద్వారా సుమారు 14,000 ఎకరాలకు సాగునీటి వసతి కల్పించే అవకాశముంది. ఈ ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. దీనికి సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగు జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుని అవసరమైన ల్యాండ్ అక్విజిషన్, ఇతర చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తొలుత మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పినపాక నియోజకవర్గ పరిధిలోని వివిధ ఎత్తిపోతల పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు మరియు తాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు, రైతులకు తక్షణ ప్రయోజనం చేకూరేలా పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, అవసరమైన నిధుల మంజూరు, సాంకేతిక అనుమతులు, పరిపాలనా ముందడుగులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులను ఆదేశించిన్నట్లు పినపాక నియోజకవర్గంలో సాగునీటి రంగాన్ని మరింత బలోపేతం చేసి ప్రతి రైతు ముఖంలో నవ్వులు పూయించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారం కు మోక్షం లేదా!

### డిప్యూటీ సీఈఓ హామీ ఏమాయే?

*కారేపల్లి మే 16 ప్రభాత వార్త*

డ్రైనేజీ సమస్యతో రహదారి మార్గంపై వరద నీరు ఉండడంతో పడుతున్న ఇబ్బందులను పరిశీలించడానికి వచ్చిన డిప్యూటీ సీఈవో నాగ పద్మజ వారం రోజుల్లో సమస్య పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్కు ప్రతిపాదనలు పంపి చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీ ఏడు నెలలు దాటుతున్న ఇంతవరకు డ్రైనేజీ సమస్య పరిష్కారం కాలేదు. చిన్నపాటి వర్షం వచ్చిన రహదారిపై మూడు అడుగులకు పైగా వరద నీరు ఉండాల్సిందే నిధులు మంజూరైనాయని తెలుపుతున్న ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం మాదారం గ్రామంలో డ్రైనేజీ సమస్యతో పడుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతూ మాదారం గ్రామానికి చెందిన కోటి సరళ గత సంవత్సరం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి యందు ఫిర్యాదు చేయగా 2025 అక్టోబర్ 28వ తేదీన డిప్యూటీ సీఈఓ నాగ పద్మజ సందర్శించారు. రహదారి మార్గంపై ఏర్పాటుచేసిన డ్రైనేజీలను పరిశీలించడంతోపాటు ఇబ్బందులు పడుతున్న పలు కుటుంబాల వారిని సమస్య అడిగి తెలుసుకున్నారు. గతంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీలను లోతు కావడంతోపాటు గ్రామం బయటకు వరద నీరు పోయేలా చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైనేజీలను మట్టితో పూడ్చవద్దని సూచించారు. అస్తవ్యస్తంగా డ్రైనేజీలో నిర్మాణం చేపట్టడంతో స్వల్ప వర్షం వచ్చిన వరద నీటితో రహదారి మార్గం చెరువులను తలపిస్తున్నాయిఈ వరద నీరు ఎటు వెళ్లే మార్గం లేక రహదారిపైనే మూడు అడుగుల లోతు నీళ్లు నిలుస్తున్నాయి. ప్రధాన రహదారి మార్గము నందు రైస్ మిల్లు సమీపంలో భారీ వరద నీరు నిలుస్తుండడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా రహదారి ప్రక్క గల గృహ యజమానులు రాంపుల్లాగా రోడ్లమీద నిర్మాణాలు చేపట్టటం ప్రధాన సమస్యల మారింది. దీంతో వాహనాలకు వరద నీరు పోవటానికి మార్గం లేకుండా పోతుంది. దీంతో పంచాయతీ సిబ్బంది తాత్కాలికంగా విద్యుత్ మోటార్ తో వరద నీరు తొలగించే ప్రక్రియ చేపట్టారు. అయితే విద్యుత్తు లేకపోతే నీరు తొలగించే అవకాశం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మార్గంలో స్వల్ప వర్షం కురిసిన రహదారిపైనే నీరు ఉంటుంది. అయితే గతంలో రహదారి నిర్మాణం చేపట్టినప్పుడు డ్రైనేజీ ఏర్పాటు లోపభూయిష్టంగా ఉండటంతో మురికి నీరు సైతం దిగువ ప్రాంతాల్లో నిలవ ఉంటుంది. ఇదే రహదారి మార్గంలో రెండు ప్రాంతాల్లో వరద నీరు రహదారిపై ఉండటంతో స్థానిక ప్రజలు వర్షం వస్తే నానా ఇబ్బందులు పడటం పరిపాటయింది. ఇప్పటికైనా అధికారులు వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు డ్రైనేజీ సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## పెట్రోల్, డీజిల్ సిఎన్జి గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### డీజిల్ పెట్రోల్ కొరతను నివారించాలి

### కాంగ్రెస్ నాయకులు బద్రు నాయక్

*కారేపల్లి మే 16 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వఅసమర్ధత, అనాలోచిత విధానా లతో దేశ ఆర్థిక పరిస్థితి కుదేలవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధారావత్ బద్రు నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో శనివారం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పెట్రోల్ డీజిల్ ఎల్పీజీ ధరల పెంపును నిర్ణయం ఏమాత్రం సమర్థవంతం కాదన్నారు. పెంచిన డీజిల్ పెట్రోల్ సిఎన్జి గ్యాస్ ధరలు పెంచడంతో దీని ప్రభావం వ్యవసాయము వ్యాపారము అన్ని రంగాలపై ఉంటుందని తెలియజేసినారు .ప్రజలు ఊహించినట్టే ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన పది రోజులలోనే ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని కేంద్ర ప్రభుత్వం వమ్ము చేసిందని దుయ్యబట్టారు. ధరలు పెంపుదలతో పాటు జిల్లాలో, పట్టణంలో మండల కేంద్రాలలో పెట్రోల్ బంకులలో నో స్టాక్ బోర్డులు వెలిశాయని అన్నారు. గత రెండు రోజుల



నుంచి డిజిల్ లేకుండా ఉండడంతో సింగరేణి ఇల్లందు కామేపల్లి ప్రాంతంలో డిజిల్ అందక అన్నదాతల పాలిట శాపంగా మారిందని అన్నారు. ట్రాక్టర్ ఇతర వ్యవసాయ యంత్రాలు డీజిల్ అందక నిలిచిపోవడంతో పనులను ఆగిపోయాయని ఆయన తెలిపారు. మరోపక్క పెట్రోల్ నిల్వాలు అయిపోతాయన్న వదతులతో ప్రజల బంకుల వద్ద పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.. సివిల్ సప్లై అధికారులు చొరవ తీసుకొని తక్షణమే బంకులలో డీజిల్ సప్లై అధికంగా చేసి వాహనదారులకు, ముఖ్యంగా రైతులకి యాసంగి సీజన్ వేసవిలోనే ధాన్యం ట్రాక్టర్లతో మార్కెట్ కు చేరవేస్తారని డీజిల్ దొరకక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారుఅని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృత్రిమ కొరతను నివారించాలని, . తక్షణమే ఈ కృత్రిమ కొరతను నివారించి పెట్రోల్ బంకులలో మోసాలు జరగకుండా అధికారులు నిత్యం తనిఖీలు చేయాలని, పెంచిన డీజిల్ పెట్రోల్ సిఎన్జి గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

## యుద్ధప్రాతిపదికన మొక్కజొన్న బస్తాలు తరలించాలి

### మంత్రుల సమీక్షా సమావేశాల తర్వాత కూడా కొనుగోలు కేంద్రాల్లో మార్పు లేదు

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ

*కామేపల్లి, మే 16 ప్రభాతవార్త:*

రాష్ట్ర మంత్రులు, అధికారుల సమీక్షా, రివ్యూ సమావేశాలు తర్వాత కూడా మొ క్కజొన్న,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి మార్పులు లేవు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అ న్నారు.శనివారం కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి,ముచ్చర్ల,లింగాల కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కామేపల్లి మండలం కొను గోలు కేంద్రాల్లో మొక్కజొన్న రైతులు నెలల తరబడి పడిగాపులు కాసి ఇబ్బందులు తాళలేక క్వింటాళ్ల కు 1700 రూపాయలు కి అతితక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారుల కు విక్రయించారు అని ప్రైవేట్ వ్యాపారులకు లారీలు అందుబాటులో ఉంటున్నా యి,ఆన్లైన్ సమస్యలు లేవు అదే రైతు బస్తాలు తరలింపు కు లారీలు రావు, అరకొరగా లారీలు వచ్చి బస్తాలు గోదాముల కు బస్తాలు తరలింపు చేసిన పది, పన్నెండు రోజులు కూడా దిగుమతి కావడం లేదు అన్నారు.ముచ్చర్ల గోదాములు దగ్గర కొనుగోలు కేంద్రం లో రైతులు మొక్క జొన్న బస్తాలు ఉంటే హుస్నాబాద్ కు తరలింపుకు ట్రక్ సిట్ రాస్తున్నారు అని అ న్నారు.లారీలు రోజులు తరబడి పడిగాపులు కాయలేక మొక్కజొన్న బస్తాలు తరలింపు కు ముందుకు రావడం లేదని అ న్నారు.మొక్కజొన్న,వరి ధాన్యం బస్తాలు తరలింపు యుద్ధప్రాతి పదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు అంబటి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ, వీరభద్రం,పుల్లయ్య,ఉపేందర్ రైతులు పాల్గొన్నారు.



# పెరిగిన పెట్రోలు..డీజిల్ ధరలు..!

### పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలతో.

### సామాన్యులపై..వాహనదారులపై పెను భారం.

### పెట్రోలు లీటరుకు రూ.3.39, డీజిల్ కు రూ.3.26 పైసలు పెంపు.

### భగ్గుమంటున్న నిత్యవసరాల ధరలు.

*ఏన్కూరు, మే 16, ప్రభాతవార్త :*

సామాన్యుడి బతుకు మరింత భారం కానుంది.ఇప్పటికే పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు..పాలు కిరాణా సామాగ్రి..బంగారం రేట్లతో అల్లాడిపోతున్న సామాన్యుడిపై మరో భారం పడనుంది.గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న యు ద్ధ వాతావరణము..అంతర్జాతీయ సరఫరా గొలుసులో అంతరాయాలు..రూపాయి విలువ క్షీ ణత కారణాలతో అ టు దేశం ఇటు రాష్ట్రంలో పలు మార్పులు రానున్నాయి.తాజాగా పెట్రోల్..డీజిల్ ధరలు పెరగడంతో సామాన్యుల బడ్జెట్ గాడి తప్పనుంది.పెట్రోల్,డీజిల్ పుణ్యమా అని నిత్యవసర వస్తువుల ధరల్లో పెద్ద ఎత్తున పెరుగుదల న మోదై సామాన్యుల బతుకు బండి మరింత భారంగా మారనున్నదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి..తద్వారా కూరగాయలు.. పాలు..పప్పు ధాన్యాలు వంటి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది.ఈ పెంపు వాహనదా రులపై భారీ ప్రభావం చూపనుంది.కేంద్ర ప్ర భుత్వం పెంచిన పెట్రోలు.. డీజిల్ ధరలతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఆ యా రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఒక్కసారిగా పెట్రోలు..డీజిల్ ధరల మంటలు భగ్గుమన్నాయి.పె ట్రోలు లీటరుకు..రూ.3.39 పైసలు,డీజిల్ కు రూ. 3.26 పైసలు పెరగడంతో పెను భారం పడనుంది.అదే విధంగా ఆర్టీసీ రంగంపై కూడా ఈ ప్రభావం భారీగానే ఉండనుంది.జిల్లా వ్యాప్తంగా లారీలు..ఆటోలు. .కార్లు..జీపులు. .ట్రాక్ట ర్లు..ద్విచక్ర వాహనాలు ఉన్నాయి.దీంతో వారందరూ ఆందోళన చెందుతున్నారు.పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు త గ్గించాలంటూ జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.రానున్న రోజుల్లో నిత్యవ సర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటనున్నాయి.కేంద్ర ప్రభుత్వం పెట్రోలు..డీజిల్ ధరలను భారీగా పెంచింది.దీం తో జిల్లా వ్యాప్తంగా వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.ఒక్కసారిగా భారీగా పెట్రోలు..డీజిల్ ధరలు పెర గడం పట్ల ఆందోళన వ్యక్తం అవుతుంది.కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని జిల్లా వ్యాప్తంగా ప్రజానీకం డిమాండ్ చేస్తుంది.ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెట్ సంస్థలు హిందుస్థాన్ పెట్రోలియం..భార త్ పెట్రోలియం..ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఈ ధరలను పెంచాయి.కాగా పెట్రోలు 107.94 పైసలు ఉండగా..ప్ర స్తుతం ఆ ధర రూ 111.33 పైసలకు పెరిగింది. ప్రతి లీటరుకు రూ.3.39 పైసలు ధర పెరిగినట్లు అయింది.అదే విధం గా డీజిల్ రూ. 96.13 పైసలు ఉండగా..ప్రస్తుతం రూ. 99.39 పైసలు ధర పెరిగింది.దీంతో వాహనదారులు ఆందో ళన చెందుతున్నారు.కాగా ఇటీవల అమెరికా..ఇరాన్ యుద్ధం నేపథ్యంలో డీజిల్..పెట్రోల్ కొరత ఏర్పడింది.రెండు రోజులు పాటు పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు క్యూలో నిలబడి పెట్రోలు..డీజిల్ ను కొట్టించుకోవలసిన పరి స్థితులు ఏర్పడ్డాయి.ఆ తరువాత జిల్లా యంత్రాంగం స్పందించడంతో ఇందన కొరత పూర్తిగా తగ్గిపోయింది.దీంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోలు..డీజిల్ ధరలు భారీగా పెంచి వాహన దారుల నడ్డి విరిచింది.పెట్రోలు..డీజిల్ ధరలు పెంచడం పట్ల ఆ ప్రభావము పెట్రో ఉత్పత్తులు తయారుచేసే పరిశ్ర మలపై కూడా ఆర్థిక భారం పడనుంది.అదేవిధంగా సరుకు రవాణా..వ్యవసాయ ఉత్పత్తులు..నిత్యవసర వస్తువు ల ధరలపై కూడా ఈ ప్రభావం పూర్తిగా పడనుంది.ప్రధానంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటను న్నాయి.ఈపాటికే యుద్ధం ప్రభావంతో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయి.మళ్లీ పెట్రో ఉత్పత్తులు పెరగడంతో వాటి ధరలు ఆకాశానంటి అన్ని వర్గాలపై పెను భారం మోపనుంది.జిల్లా వ్యాప్తంగా వేలాది లారీలు..ఆటోలు..ద్వి చక్ర వాహనాలు ఉన్నాయి.వారందరిపై ప్రతిరోజు కోట్లాది రూపాయల భారం పడనుంది.ఆటోవాలాలు ప్రయాణికు లపై అదనపు భారం మోపే అవకాశాలు ఉన్నాయి.అదే విధంగా ఆర్టీసీపై కూడా ఈ భారం పడే అవకాశాలు స్పష్టం గా ఉన్నాయి.త్వరలో ప్రయాణికులపై ఆర్టీసీ యాజమాన్యం చార్జీలు పెంచే అవకాశం లేకపోలేదు.వ్యవసాయ రం గంపై కూడా పెను భారం పడనుంది.ప్రతినిత్యం వ్యవసాయదారులు ట్రాక్టర్ల పైనే వ్యవసాయం సాగిస్తున్నారు.దీం తో ట్రాక్టర్లకు వందలాది లీటర్ల డీజిల్ అవసరం ఉంటుంది. ట్రాక్టర్ యాజమానులు కూడా రేట్లు పెంచే అవకాశాలు ఉన్నాయి.మొత్తం మీద పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడనున్నారు.

